యువతను మోసగించడం సీఎం జగన్ నైజం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ యువతను జగన్మోహన్ రెడ్డి మోసగించడం తన నైజం అని మాయ మాటలు చెప్పి యువతతో ఓట్లు వేయించుకొని ఉపాధి హామీ లేదని రాష్ట్రంలో పరిశ్రమలు కూడా రాలేదని అంతేకాకుండా వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి యువతకు చేసింది శూన్యమని, వారిని నమ్మించి నట్టేట ముంచాడు గడచిన నాలుగు సంవత్సరాలు ఒక డియస్సి కుడా లేదని యువతకు ఉపాధి లేదని, ప్రతి సంవత్సరం జాబు కాలండర్ ఇస్తానని నిరుద్యోగ భృతి వారికి దూరం చేశాడని ఒకే ఒక్క ఛాన్స్ అని జగన్‌ను నమ్మి నిరుద్యోగులు మోసపోయారన్నారు. రాబోయే రోజులలో ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు యువతకు ఆదర్శమని టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపుకు నిరుద్యోగులు, టీచర్లు ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించారని రాబోవు ఏన్నికలలో తప్పకుండా ప్రజలు టిడిపిని గెలిపించాలని అమీర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సి.యస్.నాసర్ ఆలీ, 27 డివిజన్ ఇన్చార్జ్ జలతోటి అనితా తదితరులు ఉన్నారు.

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం: టీడీపీ

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్ర అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయు డు తోనే సాధ్యప డుతుందని జమ్మల మడుగు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మైలవరం మండలం వేపరాల గ్రామంలో పెద్దమ్మ దేవర కార్యక్రమంలో పాల్గొన్న జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరాంరెడ్డి. పెద్దమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన భూపేష్ రెడ్డి గారు.ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, రంగనాయకులు, రామచంద్రుడు, నారాయణరెడ్డి, వెంకటరెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, ఐటీడీపీ చైతన్య రెడ్డి, కృష్ణయ్య, నాగమోహన్, వినోద్, కళ్యాణ్, మోహన్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి,భాస్కర్, సుదర్శన్ రెడ్డి, మున్నీర్, సుబ్బరాయుడు, రాజారెడ్డి, సుబ్బారెడ్డి, ఉపేంద్ర, ముని శంకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఉదయం మండల పరిధిలోని వేపరాల గ్రామంలో పెద్దమ్మ దేవర కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతు రాష్ట్రములో అభివృద్ధి కంటే అప్పులు ఎక్కువ అయ్యాయని ఆరోపించారు .రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ అధికారంలోకి ప్రజల మద్దతుతో వస్తుందని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, రంగనాయకులు,రామచంద్రుడు, నారాయణరెడ్డి, వెంకటరెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, చైతన్య రెడ్డి, కృష్ణయ్య, నాగమోహన్, ,వినోద్, కళ్యాణ్, మోహన్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, భాస్కర్, సుదర్శన్ రెడ్డి, మున్నీర్, సుబ్బరాయుడు, రాజారెడ్డి, సుబ్బారెడ్డి, ఉపేంద్ర, ముని శంకర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడో విడత వైఎస్ఆర్ ఆసరా సంబరాలు

విశాలాంధ్ర- బి.కోడూరు : కడప జిల్లా బి.కోడూరు మం డలంలో మూడో విడత వైయస్సా ర్ సంబరాలు నిర్వ హించారు. మండల సమైక్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బద్వేలు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, పంచాయతీ రాజ్ రూలర్ డెవలప్మెంట్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు పి.నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించడం జరిగిందని చెప్పిన మాట ప్రకారం డ్వాక్రా సంఘాలకు నాలుగు తపాల్లో 25 వేల కోట్లను ఇస్తానని చెప్పి చెప్పిన మాట ప్రకారం మూడు తపాలుగా 19,178 వేల కోట్లు ఇప్పటి వరకు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో డ్వాక్రా గ్రూపులన్నీ 30 శాతానికి పడిపోయాయని ఇప్పుడు ఇప్పుడు 95 శాతానికి పెరిగాయని జగనన్న అన్ని రంగాల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని దిశ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. నాగార్జున రెడ్డి మాట్లాడుతూ 2014 ఎలక్షన్లకు ముందు డ్వాక్రా రుణాలను పూర్తిగా రద్దు చేస్తానని బంగారు బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన వాటిని పూర్తిగా విడిపిస్తానని రైతుల రుణమాఫీ పూర్తిగా చేస్తానని ఇంటికో ఉద్యోగం ఇస్తానని ప్రతి ఒక్కరికి ఇల్లు స్థలము ఇస్తానని చెప్పి ఏ ఒక్కటి పూర్తిగా నెరవేర్చలేదని డ్వాక్రా సంఘాలకు కేవలం 30 వేలు మార్జిన్ మనీ కింద ఇవ్వడం జరిగిందని 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా ఈ రాష్ట్రానికి అన్ని రకాలుగా మోసం చేశారని చంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రి అయినను రాష్ట్రానికి కరువు వస్తుందని జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత కరువు లేకుండా ఉన్నదని అన్నారు. కావున జగనన్న ఈ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మహిళలందరూ మద్దతు తెలపాలని కోరారు. మండల నాయకులు ప్రభుత్వ అధికారులు డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సెలవు రోజుల్లో పనిచేయాలనడం సరికాదు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సెలవు రోజుల్లో పనిచేయాలనడం సరికాదని ఆపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలాజీ పేర్కొన్నారు. ఆదివారం ఆపస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు 10వ తరగతి పరీక్షలు జరిగే పాఠశాలలకు ఆరు రోజుల పాటు సెలవు ప్రకటించి ఆ రోజులకు పరిహారంగా జాతీయ పండుగలు, ఆదివారాలు, పండుగ రోజుల్లో పాఠశాలలు పనిచేయాలని సూచించడం ఏమాత్రం సరి కాదని, ఆ ఉత్తర్వులను సవరించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు లేకుండా యధావిధిగా సెలవులు ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్ బాలాజీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మధుమతి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు, జిల్లా కోశాధికారి రామేశ్వర్ ,జిల్లా ఉపాధ్యక్షులు గంగన్న,బాలరాజు, క్రిష్ణవేణి,జిల్లా కార్యాలయం ప్రముఖ్ రెడ్డి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు నరసింహులు, చెన్నక్రిష్ణ , కవిత తదితరులు పాల్గొన్నారు.

గన్‌లైసెన్సు, గన్‌మేన్ కేటాయింపుల్లో పక్షపాత వైఖరి విడనాడాలి

జిల్లా వ్యాప్తంగా 800మందికి రక్షణ-వీరిలో సగం మంది దోపిడీదారులే

కేటాయింపులపై పునషమీక్షించాలని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-పులివెందుల: గన్‌లైసెన్సు ఇవ్వడంలోకానీ గన్‌మేన్ కేటాయింపుల్లోకానీ పోలీస్ అధికారులు పక్షపాత దోరణి విడనాడాలని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. పులివెందుల పట్టణంలో ఆయన స్వగృహంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా సుమారు 800 మందికి పోలీస్ అధికారులు రక్షణ కల్పిస్తున్నారని, వీరిలో సగం మంది ఫ్యాక్షనిస్టులు, భూకబ్జాదారులు, దోపిడీదారులే ఉన్నారన్నారు. ఈ కేటాయింపుల వ్యవహారంలో జిల్లా పోలీస్ ఉన్నతాధికారు పునసమీక్షించాలని ఆయన మరోసారి డిమాండ్ చేశారు. ఏదైనా ప్రాణహాని ఉన్నప్పుడు మాత్రమే గన్‌మేన్ లేదా గన్‌లైసెన్సు కోరతారన్నారు. కానీ కడప జిల్లాలో మాత్రం పోలీస్ నిబంధనలు పాటించకుండా వారి ఇష్టానుసారంగా గన్‌మేన్, గన్ లైసెన్సులు కేటాయించడం దారుణమన్నారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 180 మందికి గన్‌లైస్సులు ఉన్నాయన్నారు. వీటిలో పులివెందుల 84 మందికి అలాగే సింహాద్రిపురం 28, వేముల 11, వేంపల్లె 39, లింగాల 8, తొండూరు మండలంలో3 ముగ్గురికి గన్‌లైసెన్సులు కలిగి ఉన్నారన్నారు. ఈ కేటాయింపులపై తాము అన్ని విధాలా సమాచారం సేకరించామన్నారు. ఇటీవల కాల్పులకు తెగబడిన భరత్‌యాదవ్ 2021 ఏప్రిల్ 16వ తేదీన గన్‌లైసెన్సుకు దరఖాస్తు చేసుకున్నారని, 2022 అక్టోబరు 10 తేదీన పోలీస్ అధికారులు గన్‌లైన్సు ఇచ్చారన్నారు. భరత్‌యాదవ్‌కు ఏ ప్రాణహాని లేకున్నా గన్‌లైసెన్సు కేటాయించారని, ఇటీవల కాలంలో ఇద్దరిపై భరత్‌యాదవ్ కాల్పులు జరుపగా ఇందులో ఒకరు మృతి చెందారన్నారు. టీడీపీ సీనియర్ నేత, ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆర్ శ్రీనివాసులరెడ్డిపై ఎలాంటి కేసులు లేవని, కానీ గన్‌మేన్ కేటాయించాలని దరఖాస్తు చేసుకుని ఏడాదికావస్తున్నా ఇంత వరకు కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే జిల్లాలో 25 మందికి అనధికారికంగా పోలీస్ అధికారులు గన్‌మేన్‌లు కేటాయించారన్నారు. ఇటీవల శాసన మండలి ఎన్నికల్లో విజయం సాధించిన వైసీపీ అభ్యర్థులకు డిక్లరేషన్ ఇచ్చిన వెంటనే గన్‌మేన్‌లు కేటాయించారని, తాను పోలీస్ అధికారులకు విజ్ఞప్తిచేసుకున్నా ఇంత వరకు కేటాయించలేదన్నారు. రాజకీయాలక తీతంగా విధులు నిర్వహించాల్సిన పోలీస్ అధికారులు ఇలా అధికారపార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ వారికి అర్హత ఉన్నా లేకున్నా గన్‌మేన్, లైసెన్సులు ఇవ్వడంలో మతలబు ఏమిటనీ అయన ప్రశ్నించారు. ఈ విషయమై తాము ప్రజాప్రతినిధుల కోర్టును ఆశ్రయి స్తామన్నారు. ఇప్పటికైనా గన్‌మేన్, లైసెన్సు ఇచ్చే విషయంలో పోలీస్ అధికారులు మరోసారి పునసమీక్షించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈతకు వేళాయరా..

విశాలాంధ్ర-తొండూరు: ఎప్పుడెప్పుడు ఈత కొడదామని ఎదురు చూస్తున్న యువతకు వేసవి రానే వచ్చింది. వేసవిలో ఎంచక్కా ఈత కొట్టడం యువకులకు ఓ సరదా. కాల్వలు, చెరువులు, సంప్‌లు, బావులు కన్పిస్తే చాలు ఈతవైపు మొగ్గుచూపుతారు. ఇటీవల కాలంలో యువకులతో పాటు యువతులు కూడా ఈకొట్టేందుకు సై అంటున్నారు. అయితే బావులు ఏనాడో అంతరించి పోయాయి. రైతులు కూడా బిందు, తుంపర సేద్యాలకు అలవాటు పడటంతో బావుల సంగతి పక్కనపెట్టారు. గత నాలుగేళ్లుగా కృష్ణాజలాలు అందుబాటులో ఉండటంతో వంకలు, వాగులు, చెరువుల్లో నీరు కన్పిస్తోంది. నీటిమట్టం కూడా పెరిగిపోవడంతో బావులకు స్వస్తి పలికి, గోట్టపుబోర్లపై రైతులు మొగ్గుచూపు తున్నారు. ఇక వంకలు, వాగులు తదితర వాటిపైనే ఈతకొట్టేందుకు యువత ఆలోచిస్తోంది. కానీ గతంలో బావుల వద్దకు వెళ్లి ఈత నేర్చుకోవాలంటే చాలా మంది భయపడేవారు. ఈ కాలంలో అలాంటి భయం యువకుల్లో ఎక్కడా కన్పించలేదు. కానీ ఇలా జరిగిన పొరబాట్ల వల్ల కొంత మంది చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈత నేర్చుకోవడం మంచిదే కానీ వసతులు అందుకు అనుగుణంగా ఉండాలి. ఈతరాని పక్షంలో అనాలోచిన నిర్ణయాల తోనో లేదా తోటి స్నేహితుల సలహాతోనో నీటిలోకి దిగితే ప్రాణాలకే ముప్పు కలుగుతుంది. కావున పెద్దలు దగ్గరుండి వారి చిన్నారులకు ఈత నేర్పించాల్సి అవసరం ఉంది. ఈ వేసవి ముగిసే వరకు ఈతరాని చిన్నారుల పట్ల పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. సెల్ అందుబాటులోకి వచ్చాక చాలా మంది యువత ఈతపట్ల మొగ్గుచూపడంలేదు. ఏది ఏమైనా ఈతకొట్టే సమయం ఆసన్నంకావడంతో పెద్దలు వారి పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఘనంగా ముగిసిన బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర - మైలవరం : మండల పరిధిలోని ధన్నవాడ గ్రామంలో ఆదివారం ఆరు పళ్ళు విభాగంలో జరిగిన బండలాగుడు పోటీలను టీడీపీ నేత మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి, వద్దిరాల మాజీ సర్పంచ్ రామ గోవింద్ యాదవ్, బాల వెంకట గోవింద్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన వాటికి నగదు బహుమతిని అందించారు. మొదటి స్థానం నాగాయపల్లె విజయ్ కుమార్ రెడ్డి, ద్వితీయ స్థానం రాజుపాలెం సంపత్ కుమార్, తృతీయ స్థానం చిలంకుర్ సుదర్శన్ మొదలైన వారు గెలుపొందారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి అల్లే ప్రభావతి,వద్దిరాల మాజీ సర్పంచ్ అన్నే బోయిన రామ గోవింద్ యాదవ్, న్యాయవాది సూర్యాపేద్దిరాజు యాదవ్, కొండయ్య యాదవ్,బాల వెంకట గోవింద్ యాదవ్, మండల టీడీపీ ఇంచార్జి చిన్న పాపిరెడ్డి, నిలకంఠ రెడ్డి, వేంపలాకు బాలరాజు యాదవ్ మరియు పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే రవి రెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : నగర పంచాయతీ పరిధిలో గ్రామ చావిడి వద్ద ముది రాజుల ఆత్మీయ సమ్మేళనంలో ముది రాజ్ యువసేన ఫౌండర్ గూడూరు నాని ముదిరాజ్ అన్నమయ్య జిల్లా ముదిరాజ్ యువసేన జిల్లా అధ్యక్షులు ఎల్ దేవేంద్ర ముదిరాజ్ లు ఆధ్వర్యంలో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమలాపురం శాసనసభ్యుడుపి రవీ రెడ్డి తనయుడు చింతకొమ్మ దీన్నే జడ్పిటిసి నరేన్ రామాంజులరెడ్డి.లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం దూరప్రాంతాల నుంచి వచ్చి కడప వైయస్సార్ జిల్లా కమలాపురం నగరంలో ఏర్పాటు చేయడంలో చాలా సంతోషంగా ఉంది. వారు ఆనందం వ్యక్తపరిచారు ముదిరాజుల సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తెస్తే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా. తెలిపారు. రాష్ట్రంలో బీసీలకు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా పెద్దపీట వేసింది వైసీపీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే. గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించండి మీకు ఎప్పుడు ప్రభుత్వం అండగా ఉంటుంది. తెలిపారు. చింతకొమ్మదిన్నె జడ్పిటిసి నరేన్ రామాంజులరెడ్డి మాట్లాడుతూ.. ముదిరాజులకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నది వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే ముదిరాజుల జాతిని గుర్తించి విడుదల రజిని వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ప్రాధాన్యత కల్పించింది వైసీపీ ప్రభుత్వమే. అన్నారు బీసీలకు సమాన ప్రాధాన్యత కల్పిస్తూ 11 మంది మంత్రి పదవులను బీసీలకే కట్టబెట్టిన ఘనత వైసిపి ప్రభుత్వందేనని అన్నారు. గతంలోనే చదువులకోసం బీసీలకు రిజర్వేషన్ కల్పించిన దాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందుకే మన దేశానికే కాక ప్రపంచానికే ఆదర్శం భావితరాలకు ఎలాంటి పరిస్థితులు వస్తాయో ముందుగానే గ్రహించి ఎస్సీ ఎస్టీ బిసి లకు రిజర్వేషన్లు కల్పించిన మహోన్నత వ్యక్తి బిఆర్ అంబేద్కర్. కొని ఆడారు. ముదిరాజుల జాతి సోదర సోదరీమణులందరూ వైసిపి పార్టీ కి మద్దతు ఇవ్వండి మీకు అండగా వుంటాము..నరేన్ రామాంజులరెడ్డి. సభాముఖంగా తెలిపారు అంతకుముందే కమలాపురం శాసనసభ్యుడు పి రవి రెడ్డి తనయుడు సీకే దిన్నె జడ్పిటిసి నరేన్ రామానుజన్ రెడ్డి లు ముదిరాజ్ యువసేన ఫౌండర్ వారు పూలమాలలో శాలువాలతో స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ ఎంవి సుబ్బారెడ్డి నగర వైస్ చైర్మన్ నారద బ్రదర్స్ మహమ్మద్ సాదిక్ నాయకులు ఆర్విఎన్ఆర్ జడ్పిటిసి మాజీ మస్తానయ్య తెలుగు భాషా అధ్యక్షులు వీఎస్ రాజ్ ముదిరాజ్ కడప రెడ్డి బాబు ముదిరాజ్ నంద్యాల చిన్న నరసయ్య ముదిరాజ్ విశ్రాంతి ఉద్యోగి శ్రీను ముదిరాజ్ లక్కిరెడ్డిపల్లె రామచంద్రయ్య ముదిరాజ్ ముదిరాజ్ యువసేన కడప జిల్లా అధ్యక్షులు రాము ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మాపురం సర్పంచ్‌కు టీడీపీ సవాల్

విశాలాంధ్ర - కమలాపురం : టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో జమ్మాపురం పంచాయతీలోని గొల్లపల్లి, సల్తిమ్మాయిపల్లి గ్రామాల ప్రజలు తెలుగుదేశం పార్టీ పట్ల తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి నాయకత్వం పట్ల ఆకర్షితులై సుమారు 100 కుటుంబాలు టిడిపిలో స్వచ్ఛందంగా చేరడం ఈ విషయం అందరికి తెలిసిందే. జీర్ణించుకోలేని జమ్మాపురం ఆ పార్టీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి ఏదో నామమాత్రంగా పార్టీలో చేరారని 100 కుటుంబాలు పార్టీలో చేరలేదని అతనికి స్థాయిమరచి మాట్లాడడం విడ్డూరమన్నారు. స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గొల్లపల్లె గంగిరెడ్డి మరియు ఉదయ్ కుమార్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, టిడిపి నాయకులు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 100 కుటుంబాలు చేరలేదు అని మాట్లాడిన జమ్మాపురం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డికి సూటిగా ఒకటే చెబుతున్నాం. నువ్వు జమ్మాపురం పంచాయతీలోని గొల్లపల్లె సల్తిమ్మాయిపల్లి గ్రామాలకు వచ్చి గ్రామాలలో పర్యటిస్తే 100 కుటుంబాలు పార్టీలో చేరిన వారి పేర్లతో సహా మీకు ఇవ్వడం జరుగుతుందని ప్రతి సవాల్ విసిరారు. పంచాయతీ ఎన్నికలలో గాని 2019 ఎమ్మెల్యే ఎన్నికలలో గాని గొల్లపల్లె, సల్తిమాయ పల్లె, జమ్మాపురం గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి ఉనికి లేదు ఇప్పుడు ఆ పార్టీ పాలనపై దుర్మార్గపు పాలనపై విసుగు చెంది, రైతులు, నిరుద్యోగులు, మహిళలు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు టిడిపి పైన, చంద్రబాబు నాయుడు పాలన పైన, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి నాయకత్వం పైన అభిమానంతో స్వచ్ఛందంగా ఆ రెండు గ్రామాల రైతులు,మహిళలు యువకులు, గత శుక్రవారంన మా నాయకుడు పుత్తా గ్రామంలోకి ఆహ్వానించి ఘన స్వాగతం పలికి ఆ రెండు గ్రామాల్లో ప్రజలతో సభ ఏర్పాటు చేసి ఆ సభలోనే రాష్ట్ర ఉపాధ్యక్షుడు సమక్షంలో రైతులు,మహిళలు యువకులు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలో చేయడం జరిగింది. ఇదే కాకుండా అయనకు మేము ఇంకొక సవాలు విసురుతున్నామన్నారు. గత పంచాయతీ ఎన్నికలలో మేమందరము కలిసికట్టుగా చేసినందువలనే నువ్వు సర్పంచ్ ఆయన విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. నామమాత్రంగా చేరారని నువ్వు సవాల్ విసరడము చాలా హేమమైన చర్య నీవు ఇప్పుడు సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తారా అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మాపురం పంచాయతీ టీడీపీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి, చల్లా సుబ్బారెడ్డి, రమణారెడ్డి, నాగేంద్రారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, కొత్తూరు సుబ్బారెడ్డి, కల్లూరు ఎల్లారెడ్డి,ప్రతాప్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రాజగోపాల్ రెడ్డి,లింగారెడ్డి,గంగిరెడ్డి, ఉదయ్, శివారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, సోమయ్య గారి శివారెడ్డి, రవి కుమార్ రెడ్డి, రామిరెడ్డి, గంగిరెడ్డి, సోమయ్య గారి లింగారెడ్డి, గజ్జల సుబ్బారెడ్డి, పిల్ల మంచాల గారి శివారెడ్డి,చల్లా సుబ్బారెడ్డి, శంకర్ రెడ్డి, శివ, శివరామిరెడ్డి, రామలింగారెడ్డి, మనోహర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, సత్యం రెడ్డి, గంగాధర్ రెడ్డి, గంగిరెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, శివ, లక్షుమయ్య, గుర్రయ్య, ఈస్వరయ్య, రాయుడు, దస్తగిరి, మొపూరి ప్రతాప్ రెడ్డి, తప్పేట, వీరసుబ్బయ్య, లక్షిదేవి, కిట్టయ్య, రమణారెడ్డి, తప్పేట గంగాధర, గంగిశెట్టి, దేశయ్య, బాలసుబ్బమ్మ, చౌడమ్మ, సుబ్బమ్మ, తులసి, అల్లాబకష్, దస్తగిరి, రాములమ్మ, గజ్జల రవిశంకర్ రెడ్డి, గంగిరెడ్డి, సుబ్బారాయుడు, వెంకట సుబ్బయ్య, జాంబాపురం సుబ్బారెడ్డి, యస్సీ కాలనీ బొమ్మతోటి మనోహర్, రమణ, మొట్టిమోర కొండమ్మ, పాశం సుబ్బయ్య తదితరులు టీడీపీ పార్టీ చేరిన వారిలో ఉన్నారు.

సీమలో ఒక్క జాతీయ ప్రాజెక్టునైనా ఏర్పాటు చేయాలి: యునైటెడ్ ఫ్రంట్‌ఫోర్స్

విశాలాంధ్ర-పులివెందుల: రాయలసీమలో సాగునీటిరంగానికి సంబంధించి కనీసం ఒక్క జాతీయ ప్రాజెక్టునైనా ఏర్పాటు చేయాలని యునేటెడ్ ఫ్రంట్‌ఫోర్స్ ప్రతినిధి సదా ఓబులరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం ప్రాజెక్టు జీవనాడి అన్నారు. అలాంటి ప్రాజెక్టుపై శ్రద్ధ చూపే పాలకులు సీమలోని పెండింగ్ ప్రాజెక్టులపై ఎందుకు చొరవ చూపరని ఆయన ప్రశ్నించారు. మన రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలని మాట్లాడని రాజకీయ పార్టీలు ఉండటం దురదృష్టకరమన్నారు. .కోస్తా ఆంధ్రకు ఏ ప్రమాదం వచ్చినా.. విపత్తు వచ్చినా ఏ అన్యాయం జరిగినా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలుకు సిద్ధపడతాయన్నారు. రాష్ట్రంలో ఉన్న రాజకీయపార్టీలు రాయలసీమ ప్రాజెకుల నిర్మాణం కోసం ఏనాడు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేసిన దాఖలాలు కన్పించలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాయలసీమలో మెజారిటీ సీట్లు వచ్చాయని, తామే విజయం సాధించామని గొప్పలు చెప్పుకోవడం మినహా ఒరిగిందేమీలేదన్నారు. అత్యంత వెనుకబడిన కరువు ప్రాంతంగా ఉన్న రాయలసీమపై భాగంలో ఎన్ని అక్రమ ప్రాజెక్టులు నిర్మిస్తున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యాయరని ఆయన వాపోయారు. పట్టిసీమతో రాయలసీమ సస్యశ్యామలం అని ఊకదంపుడు ఉపన్యాసాలు చేసిన గత ప్రభుత్వ పాలకులు జీవో తెచ్చి చట్టం చేయలేకపోయారని ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ .తెలుగుదేశం, జనసేన, వైసీపీలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి రాయలసీమలో కనీసంఒక జాతీయ ప్రాజెక్టు ఏర్పాటుకు కృషి చేయలేకపోయాయని ప్రశ్రించారు. రాయలసీమలో ఒక జాతీయ ప్రాజెక్టును అయినా ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించని ఆ నాలుగు పార్టీలు రాష్ట్రంలో ఉండటం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా రాయలసీమలోని అన్ని రాజకీయపార్టీలు స్పందించి ఒకతాటిపైకి వచ్చి సీమ సస్యశ్యామలం కోసం సిద్దేశ్వర వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి కం బ్యారేజి, గుండరేవుల ప్రాజెక్టు. వేదవతి ప్రాజెక్టు. తుంగభద్ర సమాంతరకాలువ, బుక్క పట్నం వరద కాలువ తదితర వాటిని కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టులుగా చేపట్టాలని రాయలసీమ రైతులు కోరుతున్నట్లు ఓబులరెడ్డి వెల్లడించారు.

బ్రహ్మోత్సవాల్లో ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మహోన్నత చారిత్రాత్మక వైభవంతో విలసిల్లుతున్న.. ఒంటిమిట్ట శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం .. టిటిడి, జిల్లా అధికార యంత్రాంగం అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేపడుతోంది. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశాల మేరకు.. అటు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, జిల్లా అధికారులు అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నారు. అన్ని విభాగాలకు సంబందించిన ఏర్పాట్లను జిల్లా జేసీ సాయికాంత్ వర్మ ప్రత్యేక పర్యవేక్షణలో చురుకుగా సాగుతున్నాయి. మార్చి నెల 30వ తేదీ శ్రీరామనవమి రోజు నుండి ప్రారంభం అయిన బ్రహ్మోత్సవాలు 9వ తేదీ శ్రీ పుష్ప యాగంతో ముగియనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 5వ తేదీన రాత్రి నిర్వహించే సీతారాముల కల్యాణోత్సవ ఘట్టాన్ని అత్యంత ప్రాధాన్యతో కన్నుల పండుగగా చేపట్టడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో అత్యంత వైభవంగా నిర్వహించే ఈ కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తో పాటు పలువురు రాష్ట్ర స్థాయి ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో లక్షలాది భక్తులు, అభిమా నులు హాజరు కానుండడంతో.. ఏ ఒక్కరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా.. టిటిడి, జిల్లా అధికారులు సంయుక్తంగా అన్ని ఏర్పాట్లను పక్కాగా వేగవంతంగా పూర్తి చేస్తున్నారు. అందులో భాగంగా గట్టి పోలీసు భద్రతతో పాటు ప్రజారోగ్య భద్రత, కనీస మౌలిక వసతులు, పారిశుధ్యంపై జిల్లా యంత్రాంగం, టిటిడి అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. బ్రహ్మోత్సవాలతో పాటు కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా.. ప్రజారోగ్య భద్రత చర్యలను జిల్లా పంచాయతీరాజ్ అధికారులు ముమ్మరం చేశారు. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి హాజరయ్యే ప్రజల రద్దీ కారణంగా అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య చర్యలను విస్తృతంగా చేపడుతున్నట్లు.. జిల్లా పంచాయతీ శాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

వటపత్రశాయి అలంకారంలో కోదండరాముని కటాక్షం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం ఉదయం వటపత్రశాయి అలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు. ఉదయం 8 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం.. జలప్రళయం సంభవించినపుడు శ్రీమహావిష్ణువు మర్రి ఆకుపై తేలియాడుతూ చిన్న శిశువుగా దర్శనమిస్తారు. కుడికాలి బొటనవేలిని నోటిలో పెట్టుకుని ఆస్వాదిస్తుంటారు. ఈ ఘట్టాన్ని గుర్తుచేస్తూ శ్రీమహా విష్ణువు అవతారమైన శ్రీరాముడు భక్తులకు కనువిందు చేశారు. భక్తుల కష్టాలను కడతేర్చేందుకు ఎప్పుడూ ముందుంటానని స్వామివారు ఈ అలంకారం ద్వారా తెలియజేస్తున్నారు. వటపత్రశాయి మహిమను అన్నమయ్య తన సంకీర్తనల్లో చక్కగా వర్ణించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ నటేష్ బాబు, ఏఈఓ గోపాలరావు, సూపరింటెండెంట్లు పి.వెంకటేశయ్య, ఆర్సీ సుబ్రహ్మణ్యం, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.

సింహ వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణుల అభయం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం రాత్రి శ్రీ సీతారామ లక్ష్మణులు సింహ వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 గంటల నుండి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారి దశావతారాల్లో నాలుగవది నరసింహ అవతారం కావడం సింహం గొప్పదనాన్ని తెలియజేస్తోంది. యోగశాస్త్రంలో సింహం బలానికి (వహనశక్తి), వేగానికి (శీఘ్రగమన శక్తి) ఆదర్శంగా భావిస్తారు. భక్తుడు సింహబలం అంతటి భక్తిబలం కలిగినప్పుడు భగవంతుడు అనుగ్రహిస్తాడు అని వాహనసేవలో అంతరార్థం. ఈ కార్యక్రమం లో ఆలయ డెప్యూటీ ఈఓ నటేష్ బాబు, డిఎఫ్ఓ శ్రీనివాస్, ఏఈఓ గోపాలరావు, సూపరింటెండెంట్లు పి.వెంకటేశయ్య, ఆర్సీ సుబ్రహ్మణ్యం, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.

శ్రీఏరువాక గంగమ్మకు బోనాలు

ముగిసిన ఆవులపబ్బం- మొక్కులు తీర్చుకున్న భక్తులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గత నెల 29వ తేదీ నుండి స్థానిక శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి ఆలయంలో కొనసాగిన ఆవుల పబ్బం (జాతర) మహోత్సవం సోమవారంతో ముగియనున్నాయి. ఆదివారం పాలేటి యాగంతో ప్రారంభ మైన పూజలకు ఈ ప్రాంత ప్రజలు ముఖ్యంగా మహిళలు తమ ఇళ్ల వద్ద నుండి బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. పురపాలిక పరిధిలోని హిందు సామాజిక వర్గం యావత్తు ఈ జాతరలో పాల్గొని అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ముద్దనూరు రోడ్డు నుండి కిక్కిరిసిన భక్తజనంతో ఆలయం కిటకిటలాడింది. సాయంత్రం మద్దిమాను నరకడంతో బీర్నాయుని కథాగానం జరిగింది. సోమవారం ఉదయం అమ్మవారి దీవెన బండారు ఇచ్చుట కథను ప్రొద్దుటూరుకు చెందిన శూలం రామగోవిందు బృందం భక్తులకు వినిపించనుంది. అంతటితో జాతర మహోత్సవం పూర్తిగా ముగిసినట్లు అవుతుంది. కాగా ఆరు రోజుల పాటు ఈ ఉత్సవాలు ఈ ప్రాంత ప్రజలను ఆకట్టుకున్నాయి. ఆలయ సేవా సమితి సభ్యులు ఒక ప్రణాళికా ప్రకారం కార్యక్రమాలను విజయవంతం చేశారని చెప్పవచ్చు. ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ సేవా సమితి ధన్యవాదాలు తెలిపింది. సహకరించిన పురపాలిక, పోలీసుశాఖల అధికారులకు, సిబ్బందికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



పదవ తరగతి పరీక్షలకు పటిష్ట బందోబస్త్: ఎస్పీ అన్బురాజన్

విశాలాంధ్ర-కడప క్రైం : నేటి నుండి ఏప్రిల్ 18 వరకు ప్రతీ రోజు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం12.45 గంటల వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులను ప్రత్యేకంగా పదవ తరగతి పరీక్షల నిమిత్తం ఇంఛార్జుగా నియమించామని, పోలీసు శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సిబ్బంది తో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు, సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 146 కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేంద్రాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవకతవకలు, మాల్ ప్రాక్టీసుకు అవ కాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారుల కు జిల్లా ఎస్పీ ఆదేశించారు.విద్యార్థులు ఉదయం 9.30 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోనికి అనుమతించబోరని, కావున దయచేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి సరైన సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా చూడాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగినా వెంటనే దయల్ 100 కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

వైఎస్సార్ ప్రెస్‌క్లబ్‌కు విరాళం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల వైఎస్సార్ ప్రెస్ క్లబ్‌కు జగనన్న దళం అధ్యక్షురాలు దొండ్లవాగు భవ్య రూ.99,999 లు విరాళం ప్రకటించారు. ఆ మేరకు మొత్తాన్ని చెక్కు రూపంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, మురళీ చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా భవ్య మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో విలేకరులు ఐక్యతగా ఉంటూ వైఎస్సార్ ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామన్నారు. వైఎస్సార్ ప్రెస్‌క్లబ్ సిద్ధాంతాలు నాకు నచ్చాయని, అందుకే తాను ఆ మేరకు మొత్తం ఇవ్వగలిగానన్నారు. పులివెందుల పట్టణంలో వైఎస్సార్ ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమన్నారు. ప్రెస్‌క్లబ్‌ను అతిత్వరలో ప్రారంభిస్తామని పాత్రికేయులు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌కు విరాళం అందించిన భవ్యను వారు అభినందించారు.

సబ్ స్టేషన్‌లకు ఎమ్మెల్యే భూమిపూజ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మునిసిపల్ పరిధి ముక్కొండ వద్ద నాలుగు సబ్ స్టేషన్ల ఏర్పాటుకు ఆదివారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. రూ. 1.50 కోటి 50 లక్షలు రూపాయలతో వీటిని నిర్మించనున్నారు. బసవాపురం, జగనన్న కాలనీ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, శెట్టివారిపల్లె కు ఇక్కడ నుంచి విద్యుత్ ప్రసారం కానుంది. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

పరీక్షా సమయంలో ఎటువంటి భయాందోళన వద్దు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 22వ డివిజన్ ఇంచార్జ్ పుట్టుబోయిన శ్రీనివాసులు ఆధ్వర్యంలో మారుతి నగర్ లోని వీధిలో కడప నియోజకవర్గ ఇన్చార్జ్ అమీర్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ చేతుల మీదుగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు జరగబోయే పరీక్ష నందు ఎటువంటి భయాందోళన లేకుండా బాగా రాసి మంచి మార్కులు సాధించి జీవితంలో అత్యున్నత శిఖరాలకు చేరాలని కోరారు. మంచి మార్కులు సాధించినప్పుడే తల్లిదండ్రులకు విద్యను బోధించిన గురువుకు సార్ధకత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 44 వ డివిజన్ ఇంచార్జ్ పఠాన్ ఖాజాపీర్, 46 డివిజన్ ఇన్చార్జి భరత్ కుమార్ హెడ్మాస్టర్ ఖలీల్ పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వానికి పోగాలం దాపురించింది

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : జగన్ ప్రభుత్వానికి పోగాలం దాపురించిందని బిజెపి కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు ఉట్టి. శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ రాష్ట్రంలో అరాచకత్వం రాజ్యమేలుతుందని, హిందూ వ్యతిరేక విధానాలు కోకొల్లలుగా అమలు జరుగుతున్నాయని వీటన్నిటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని అన్నాడు. హిందుత్వాన్ని, హిందూ ధర్మాన్ని నాశనం చేయడమే ధ్యేయంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పూర్వకాలం నుండి పులివెందులలో ఉన్నటువంటి కూరగాయల మార్కెట్‌కు శ్రీ రంగనాథస్వామి కూరగాయల మార్కెట్ పేరు ఉండేది. అయితే ఇటీవల కాలంలో శ్రీ రంగనాథస్వామి పేరు తీసి వైయస్సార్ కూరగాయల మార్కెట్ గా నామకరణం చేశారు. ఈ పులివెందుల మున్సిపాలిటీలో తీర్మానం చేసి పేరు మార్పిడి జరిగిందన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి జగన్ కు తెలిసే జరుగుతుందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ కేంద్రంలో అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం తమ సొంత పేర్లు పెట్టుకుని సొంత పథకాలుగా ప్రచారం చేసుకుంటూ ఉంటుందన్నారు. ఇప్పుడు ఏకంగా హిందూ దేవుళ్ళ పేర్లను తీసి తమ తండ్రి పేరు పెట్టుకోవడం చాలా శోచనీయమన్నారు. అంతేకాక రైతుల పక్షాన నిలబడినందుకు భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకుల పైనే దాడికి దిగడం వీరి యొక్క అరాచకత్వానికి పరాకాష్ట అన్నాడు. బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్ పైన జరిగిన దాడికి కారకులైన వారిని కేంద్ర ప్రభుత్వం వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. వీరికి పిచ్చి ముదిరితే వీరికి తగిన వైద్యం భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకులు చేస్తారని చెప్పారు. అతి దగ్గరలోనే వైయస్సార్సీపి నాయకులకు తగిన గుణపాఠం జరుగుతుందని ఈ సందర్భంగా ఉట్టి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి దంతిక పీరయ్య, బిజెపి మండల నాయకులు బాలకృష్ణ, కిరణ్, జగన్లు పాల్గొన్నారు.

కోదండరాముని కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు ఏర్పాట్లు :కలెక్టర్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : అత్యంత చారిత్రాత్మక ప్రాశస్త్యం ఉన్న వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 5న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, టిటిడి ఈవో ధర్మారెడ్డి సంయుక్తంగా తెలిపారు. ఏప్రిల్ 5 న ఒంటిమిట్టలో జరిగే శ్రీ కోదండరామస్వామి వారి కల్యాణోత్సవం నిర్వహణకు సంబంధించి కల్యాణోత్సవం వేదిక , శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై టిటిడి ఈవో ధర్మారెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జున రెడ్డి, జేసి సాయికాంత్ వర్మ ,టిటిడి జేఈవో వీరబ్రహ్మం, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనాలతో కలసి క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు పరిశీలించి నోడల్ అధికారులు, గ్యాలరీ ఇన్చార్జిలకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల ఏప్రిల్ 5వ తేదీన జరిగే సీతారాములవారి కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వచ్చే అవకాశం ఉన్నందున.. పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని రకాల ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేయాలన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇప్పటికే ఇంఛార్జిగా నియమించామని, వారందరూ తమకు అప్పగించిన విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించాలన్నారు. భక్తుల కోసం తగినన్ని మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు అందుబాటులో ఉంచుతామన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా అధికారులు, పోలీస్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ స్థలం నుంచి కళ్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. స్వామి వారి కల్యాణం ముగిసిన తరువాత భక్తులు తమ గమ్యస్థానాలకు వెళ్ళేందుకు వీలుగా తగినన్ని బస్సులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను ఉంచాలని సంభందిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, అత్యవసర మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు మొదలైన అన్ని అంశాలను ఎలాంటి కొరత లేకుండా.. ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కల్యాణవేదిక వద్ద ఈవో ధర్మా రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ..కల్యాణం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించనున్నట్టు తెలిపారు. కల్యాణవేదిక వద్ద భక్తులు గ్యాలరీల్లోకి ప్రవేశించే ముందే ముత్యంతో కూడిన తలంబ్రాలు, పసుపుకుంకుమ, అన్నప్రసాదం ప్యాకెట్ అందిస్తామని, భక్తులు ఎలాంటి తొందరపాటు లేకుండా వీటిని స్వీకరించి సంతృప్తికరంగా కల్యాణాన్ని దర్శించాలని కోరారు. భక్తుల కోసం తగినన్ని మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు అందుబాటులో ఉంచుతామన్నారు. అంతకు ముందు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఆలయ పరిపాలన భవనం వద్ద గల విశ్రాంతి గృహం, ఆలయం, పరిసర ప్రాంతాలు, కల్యాణవేదిక వద్ద చేపట్టిన ఏర్పాట్లను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, కడప, బద్వేల్ ఆర్డీవోలు ధర్మచంద్రా రెడ్డి, వెంకటరమణ, డ్వామా పీడి యదుభూషన్ రెడ్డి, అదనపు ఎస్పీ కృష్ణారావు, డీఎస్పీ శివారెడ్డి, సమగ్ర శిక్ష ఏపిసి ప్రభాకర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, సమాచార శాఖ ఏడి వేణుగోపాల్ రెడ్డి, టిటిడి పిఆర్వో రవి, డీపీఓ ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎస్వీబీసీ సిఈవో శ్రీ షణ్ముఖ్ కుమార్, టిటిడి చీఫ్ ఇంజినీర్ శ్రీ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 శ్రీ జగదీశ్వర్ రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం గోపాల్ రెడ్డి, నోడల్ అధికారులు, గ్యాలరీ ఇన్చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే సంకల్పంగా సీఎం జగన్ పాలన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నిత్యం జనం సంక్షేమమే సం కల్పంగా ముందుకు సాగుతున్న వైసిపి ప్రభుత్వం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్ వీరబల్లి సునీల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు నేరుగా ఇంటికే చేరడంతో జనం ఆయన వెంట ఉన్నారన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వర్గాలకు మేలు చేస్తున్నారని కొనియాడారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి పెద్ద పీట వేస్తున్నారని కొనియాడారు. అందుకే వైఎస్ఆర్సిపి కి 175 కు 175 స్థానాలు వస్తాయని ఆయన ఘంటాపదంతో చెప్పారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు మధ్యవర్తులు లేకుండా నేరుగా ఇంటికే చేరుతున్నా యని తెలిపారు. వైఎస్ఆర్సిపి యూత్ పార్టీ కోసం ఎల్లవేళలా పనిచేస్తామన్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు: డీఎస్పీ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణం లో ట్రాఫిక్ క్రమబద్ధీకర ణకు చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలో ట్రాఫిక్‌పై ఎదురవుతున్న సమస్యలపై ఆయన మున్సిపల్ కమిషనరు నరసింహా రెడ్డితో ఆదివారం చర్చించారు. ఆ మేరకు పలు ప్రాంతాలను వారు సందర్శిం చారు. డిఎస్పీ మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహదారిలో మరమ్మతులు కారణంగా ట్రాఫిక్‌ను డైవర్స్ చేయాల్సి వచ్చిందన్నారు. పట్టణంలో ఎక్కడా ఎలాం టి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రణపై కట్టుదిట్ట మైన చర్యలు చేపట్టామన్నారు. రద్దీ ఉన్న ప్రాంతాలల్లో ట్రాఫిక్ సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. ఎక్కడో ఓ చోట ట్రాఫిక్ సమస్య ఎదురవుతోన్న అంశాన్ని తాము పరిశీలిస్తున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యాత్మక ప్రాంతాలల్లో క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టామని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

జాతరకు హాజరైన సాయినాథ్ శర్మ

విశాలాంధ్ర - కమలాపురం : నియోజకవర్గం కేంద్ర పరిధిలోని విఎన్ పల్లె గ్రామంలో ఆదివారం ఆ గ్రామస్తులు పెద్దలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గంగమ్మ జాతర నిర్వహించారు. ఈ జాతరకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం మాజీ రాష్ట్ర కార్యదర్శి తెలుగునాడు ప్రజా సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాయినాథ్ శర్మ హాజరయ్యారు. గంగమ్మ తల్లిని ప్రత్యేక పూజ కార్యక్రమాలకు నిర్వహించారు. వీరపునాయిని పల్లె మండల ప్రజలను చల్లగా కాపాడాలని తెలుగుదేశం యువ నాయకుడు గోపాల్ యాదవ్ ఆహ్వానం మేరకు సాయినాథ్ శర్మ విఎన్ పల్లె గ్రామం గ్రామంలోని గంగమ్మ తల్లి నడివీదిలో ఉన్న గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామానికి విచ్చేసిన సాయినాథ్ శర్మకు గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో సాయినాథ్ శర్మ అభిమానులు బాణాసంచ పేల్చు తూ ఘన స్వాగతం పలికారు. గంగమ్మ తల్లి అనుగ్రహంతో పంటలు బాగా పండి రైతుల కుటుంబాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని గంగ మ్మ అమ్మవారిని ప్రార్థిం చి నట్లు ఆయన పేర్కొన్నారు. సాయినాథ్ శర్మ వెంట వీరపునాయిని పల్లె మండల నాయకులు అర్జున్ రెడ్డి, రవి యాదవ్ నాగార్జున, గంగయ్య, మల్లికార్జున ఎద్దుల వెంకట రమణ, రమేష్, దామోదర రెడ్డి, రామసుబ్బారెడ్డి, శివ రామిరెడ్డి, ఎల్వి రామమునిరెడ్డి, బిసి ఓబుల రెడ్డి, శివారెడ్డి, బాలకృష్ణరెడ్డి, నాగేంద్ర రెడ్డి, చెన్నూరు జనార్ధన్ రెడ్డి, అంకిరెడ్డి, గంగాధర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో కంటే అన్న దానం మిన్న

విశాలాంధ్ర వల్లూరు : వల్లూరు మండలంలోని వల్లూరు గ్రామం వద్ద వెలసిన శ్రీ అంకాలమ్మ దేవి తిరుణాల సందర్భంగా ఆలయం ఆవరణంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు కామనురు శ్రీనువాసులురెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లో కంటే అన్న దానం మిన్న అన్నారు. దాదాపు 300 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయ ఆవరణలో కామనురు, పెద్ద అంకిరెడ్డి, కిరణ్ కుమార రెడ్డి ,చిన్న ఆంకిరెడ్డి వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రామోత్సవం తో మొదలై స్వామివారి రథోత్సవంతో కార్యక్రమం ముగింపు ఉంటుందని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు కళాకారులు వారిచే చెక్కభజన కార్యక్రమం కార్యక్రమం ఏర్పాట్లు చేసినట్టు రైతు సంబరాలు లో భాగంగా రాతి దూలం లాగు పందెములు ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వి.రవికుమార్ రెడ్డి, పి.విశ్వనాథ్ రెడ్డి, సుమతి, సునీల్, సుధ తదితరులు పాల్గొన్నారు.

మీ సమాధి మీరే కట్టుకుంటున్నారు: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఒరేయ్ చిల్లర రౌడీ అనిల్ నువ్వు ఏదో కూల్ షాప్ దగ్గర గుట్కాలు వేసుకుంటూ చిల్లర బెట్టింగులు పెట్టుకుంటూ ఒక చిల్లర గాడివి నిన్ను మంత్రిని చేసి జగన్ రెడ్డి పెద్ద తప్పు చేశాడు. ఆ మంత్రి పదవితో ఏమి చేయాలో కూడా నీకు తెలియదు. జగన్మోహన్ రెడ్డి మిమ్మలను ఒక రౌడీలా గుండా లాగా తప్ప ఎప్పుడు నిన్ను మంత్రిలాగా చూడలేదు నువ్వు కూడా నేను మంత్రిని నా బాధ్యత ఏంటి అని నువ్వు అనుకోలేదు నీది చిన్న వయసు రాజకీయాల్లో ఎంతో ఎదగాల్సిన వయస్సు ఉంది నువ్వు అలా కాకుండా పొగరెక్కిన ఆంబోతుల అసెంబ్లీలో ఎక్కిలి మాటలు మాట్లాడుతూ హేళనగా పోలవరం ప్రాజెక్టు గురించి హేళన చేస్తూ వీడియో కనిపిస్తే నువ్వే తోపు అయినట్లు నువ్వు నెల్లూరు జిల్లాలో రాజకీయానికె వన్నె తెచ్చిన ఆనం కుటుంబాన్ని మరియు మేకపాటి కుటుంబాన్ని సవాల్ చేసే శక్తి నీకు గాని నీతో మాట్లాడించిన నీ ముఖ్యమంత్రి కి గాని లేదు ఎందుకంటే వారి కుటుంబాలు పొలిటికల్ మ్యానుఫ్యాక్చరింగ్ చేసే శక్తి సామర్థ్యం ఉన్న కుటుంబాలు మీ ముఖ్యమంత్రి నిన్ను ఆ గుట్కా నానిని ఏ దిక్కు లేక ఎదురుచూస్తున్న వంశీని ఆ జబర్దస్త్ రోజా నేను మీరు నాటిన తులసి మొక్కను సార్ అన్న రజినీని ఆరోజు మా దేవుడు అన్న సురేష్‌ని కరివేపాకుల వాడుకొని వదిలేసి రకం జగన్ అది మీకు తెలియక ఓ రెచ్చిపోతున్నారు. త్వరలోనే మీకు జగన్ మోహన్ రెడ్డి మీకు మీ రాజకీయ భవిష్యత్తుకు సమాధి కొడుతాడు గుర్తుపెట్టుకోండి అని టీడీపీ సిటీ ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య అన్నారు. ఎస్సీలను ఎస్సీలతో తిట్టించడం బీసీలను బీసీలు తో తిట్టించడం అది చూసి అయినా శునకా ఆనందం పొందడం ఇదే గొప్ప పరిపాలన అని ఆయన అనుకోవడం దానికి మీరు తప్పట్లు ఉండడం మీ పార్టీ సమాధి మీరే కట్టుకుంటున్నారు. ఈరోజు ప్రజల్లో ఇంత ఆదరణ మాకు రావడం మీ పరిపాలనపై మీరు చేసే వెకిలి చేష్టలు వల్లే మీరు మాకు లాభమే చేస్తున్నారు కానీ రాష్ట్రం భవిష్యత్తు ప్రజల భవిష్యత్తు దారుణమైపోతుందని బాధ సరే ఏది ఏమైనా ఎవరి కర్మకు వారే బాధ్యులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు మేకల వెంకటేశు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నాదెళ్ల దస్తగిరి, 5, 22 డివిజన్ ఇంచార్జ్‌లు బండి జయశంకర్, పి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

కళాకారుల హక్కుల సాధనకు తోడ్పాటు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజలకు వినోదాన్ని పంచు తున్న ఆర్కెస్ట్రా కళాకారుల హక్కుల సాధనకు తమవంతుగా తోడ్పాటు అందిస్తానని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కడప నరం ఎర్రముక్కపల్లెలోని విశ్వేశ్వరయ్య భవన్లో ఆర్కెస్ట్రా ఆర్గనైజర్ల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తాము చేసే వృత్తి ద్వారానే ఆ వ్యక్తికి సమాజంలో తగిన గుర్తింపు గౌరవాలు లభిస్తాయన్నారు. ఇందుకుగాను ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ తమకు అప్పగించిన పనిని పూర్తి చేయాలన్నారు. ఈ క్రమంలో ఉమ్మడి కడప జిల్లా ఆర్కెస్ట్రా కళాకారులు తమ సమస్యల సాధనకు యూనియన్ గా ఏర్పాటు కావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అందరూ సంఘటితంగా ఉంటూ ఉద్యమిస్తేనే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఆర్కెస్ట్రా కళాకారుల సమస్యల పరిష్కారానికి తమవంతుగా తోడ్పాటు అందిస్తామని, రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళాకారులకు ప్రభుత్వం తరుపున అందాల్సిన గౌరవ వేతనం, ఇళ్ల స్థలాల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఆర్కెస్ట్రా కళాకారుల సంక్షేమానికి అన్ని విధాల అండగా ఉండడం జరుగుతుందని ఆయన వివరించారు.

ఇమామ్, మౌజన్లకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం లోని కాగితాల పెంట లో ఉన్న కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ నందు లజనాతుల్ ఉలమా కమిటీ స్థాపకులు కార్యదర్శి మౌలావి మొహమ్మద్ అలీ రాసిది ఆధ్వర్యంలో ఇమామ్, మౌజన్లకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్య అతిముఖ్య అతిధులుగా మౌలావి ఇందాదుల్లాహ్ నిజామి, ఎం.ఎం హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ మహబూబ్ పీర్, జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.డి తాహిర్, వై.సీ.పి నేత సుభాన్ బాషా, మౌలావి బాసీర్ అంబాయిలు పాల్గొన్నారు. ఇరువురు మాట్లాడుతు ఆరు సంవత్సరాల నుంచి రంజాన్ మాసంలో లజనాతుల్ ఉలమా కమిటీ ఆధ్వర్యంలో ఇమామ్, మౌజన్లకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా వుంది అన్నారు. అలాగే లజనాతుల్ ఉలమా కమిటీ ఆధ్వర్యంలో ఇమామ్, మౌజన్లకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం, పేద ప్రజలకు ఉచితంగా ఖత్నా కార్యక్రమలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు.యావతు ప్రపం చంలో ఉన్న ముస్లిం అందరికి ఖురాన్ నుంచి వచ్చే సందేశం చేరుతుందంటే ఇమామ్‌ల కృషి అని కొనియాడారు. ఇమామ్, మౌజన్‌లు మసీదులలో చేస్తున్న సేవలు ఎవరు చేయలేరని, వారి సేవలకు వేలకట్ట లేమని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇమామ్, మౌజన్లకు ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మౌలావి అబ్దుల్ రెహమాన్, మౌలావి ముఫ్తీ మసీవుల్లాహ్, ప్రభుత్వ ఖాజి సిరాజుద్దీన్ బుఖరి, సంఘసేవకులు అక్రమ్ పాల్గొన్నారు.

ఘనంగా 'మట్టల ఆదివారం' వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నగరంలోని స్థానిక మాసాపేటలోని తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు 'మట్టల ఆదివారం' వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవ భక్తులు చర్చిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం క్రైస్తవ గీతాలు ఆలపించి మట్టల ఆదివారం పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చి సభ్యులు, ప్రెసిడెంట్ ఆదాము మాట్లాడుతూ మట్టల ఆదివారం పండుగ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బక్కా శ్యామ్, అజయ్, కొండయ్య, రాజా, ప్రతాప్, క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

దేవర వేడుకల్లో 'భూపేష్'

ఘనస్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆదివారం జరిగిన జాతర (దేవర) వేడుకల్లో జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పాల్గొన్నారు. మండల పరిధిలోని హనుమనగుత్తి గ్రామంలోని హరిజనవాడ పెద్దమ్మతల్లి బోనాల కార్యక్రమంలో రామాంజల్, జనార్ధన్, నరసింహరాజు, వెంకటరమణ ఆహ్వానం మేరకు భూపేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భూపేష్‌తో పాటు పార్టీ మండల బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డి, పట్టణ బాధ్యులు సంజీవరెడ్డితో పాటు గ్రామ నాయకులు రామమోహన్‌రెడ్డి, వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి, ఎర్రగుంట్ల పెద్దసేట్ పాల్గొని విందు భోజనం ఆరగించారు. ఈ సందర్భంగా భూపేష్‌కు ఇక్కడ బాణాసంచా పేలుళ్ళ, పూలవర్షం కురిపిస్తూ పూలమాలలతో ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా భూపేష్‌తో సెల్ఫీలు దిగేందుకు అక్కడి వారు ఉత్సాహం చూపడంతో కొద్దిసేపు వారికి సహకరిస్తూ అక్కడే గడిపారు. పలువురితో రాజకీయాలపై భూపేష్ చర్చించడం కనిపించింది. అనంతరం ఎర్రగుంట్ల పట్టణంలో పలువురు ఏర్పాటు చేసిన ఆవుల పబ్బం విందు కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు. అలాగే ముద్దనూరు మండలంలోని రాజుల గురవాయపల్లె గ్రామంలో రాజుల శ్రీధర్‌రెడ్డి ఆహ్వానం మేరకు భూపేష్ హాజరై గ్రామస్తులతో కొద్దిసేపు మాట్లాడారు. అలాగే మైలవరం మండలం వేపరాళ్ల గ్రామంలో జరిగిన పెద్దమ్మ దేవర కార్యక్రమంలో భూపేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అంతకుముందు కొండాపురం మండల పరిధిలోని సిరిగెపల్లె గ్రామానికి చేరుకొని శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అల్లపురెడ్డి రామమోహన్‌రెడ్డి సతీమణిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూపేష్ శస్త్ర చికిత్సకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ఆయా కార్యక్రమాలలో ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అన్నమయ్య జిల్లా



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేయని నీటి శుద్ధి యంత్రాలు

విశాలాంధ్ర -రామసముద్రం: మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రభుత్వం కొన్నింటిలో నాడు నేడు పథకం ద్వారా విద్యార్థులకు నీటి శుద్ధి యంత్రాలను ఏర్పాటు చేసింది వీటి ద్వారా విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని సంకల్పించింది. అయితే క్షేత్రస్థాయిలో అందుకు పరిస్థితి భిన్నంగా ఉంది మండలంలోని చెంబకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో 719 మంది విద్యార్థులు , రామసముద్రంలో 500 మంది మోడల్ స్కూల్లో 6 నుండి 10 వరకు 474 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అయితే నాడు నేడు పథకం ద్వారా ఈ పాఠశాలలకు ఆర్ఓ ప్లాంట్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవి పని చేయక విద్యార్థులు మామూలు నీటిని తాగుతున్నారు. కేసి పల్లెలో 241 అరికెల 153 మట్లవారిపల్లి 338 విద్యార్థులు చదువుతుండగా ఇక్కడ నీటి శుద్ధి యంత్రాలు ఏర్పాటు కాలేదు ఉన్నచోట నిరుపయోగంగాను మరోచోట లేకుండా ఉన్నాయి. ప్రభుత్వ ఆశయం గొప్పదైన ఆచరణలో విఫలం అవడంపై విద్యార్థులతల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్ గిరీష స్పందించి చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర -రామసముద్రం: రామసముద్రం మండలంలో పదో తరగతి పరీక్షలకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారిని హేమలత తెలిపారు . మండల కేంద్రమైన రామసముద్రం జిల్లా పరిషత్ హై స్కూల్లో 250 మంది దిన్ని పల్లి వద్ద ఉన్న ఏపీ మోడల్ స్కూల్ లో 243 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు చెప్పారు. ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-చిట్వేలి : మండల పరిధిలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఉప సర్పంచ్ ఉమామహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఉమా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలు ఎన్నో పనుల మీద పట్టణానికి పెద్ద ఎత్తున రావడం జరుగుతుంది. వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువ ఉండటంతో ప్రజల దాహార్తి తీర్చడానికి ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామని ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి రమణయ్య, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-చిట్వేలి : మండలములో సిఎం రాచపల్లి సాయిబాబా ఎస్టీ కాలనీలోని ఒక వాలంటరీ పోస్టుల భర్తీ చేస్తున్నట్టు ఎంపిడిఓ మోహన్ నోటిఫికేషన్ విడుదల చేశారు. 2023 నాటికి 18సంవత్సరాలు నిండి 35సంవత్సరాలు లోపు వయస్సు ఉన్నవారు అర్హులన్నారు. పట్టణ ప్రాంతాల్లో డిగ్రీ గ్రామాలలో ఇంటర్ విద్యార్హత ఉండాలని ఈ 23నుండి 1వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరణ 24 నుండి 2వరకు దరఖాస్తుల పరిశీలన 25 నుండి 2వరకు ఇంటర్వ్యూస్ 3వ తేదీ నుండి 5వతేది వరకు 7తేదీ ఇంటర్వ్యూస్ 9న ట్రైనింగ్ నియామక పత్రాలు 10వతేదిన ఎంపికైన అభ్యర్థులు విధులలో చెరవలసి ఉంటుందని ఆయన తెలియజేశారు.

ఆత్మ రక్షణకు కరాటే
సినీ నటుడు భానుచందర్ ఉద్ఘాటన

విశాలాంధ్ర- పీలేరు: ఆరోగ్యంతో పాటు తమ ఆత్మరక్షణ కొరకు కరాటే ముఖ్యమని సినీ నటుడు ఛాంపియన్షిప్ ఆఫ్ కరాటే భానుచందర్ ఉద్ఘాటించారు ఆదివారం పీలేరు పట్టణంలోని కొత్తపల్లి రోడ్డులో వెలసి ఉన్న కె ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద పీలేరు కు చెందిన ఆల్ ఇండియా ఓపెన్ జెకె డి కుంగ్ ఫు కరాటే ఛాంపియన్షిప్ స్పోర్ట్స్ యూత్ అసోసియేషన్స్ కరాటే మాస్టర్ దామోదర్ దాము ఆధ్వర్యంలో దాదాపు వెయ్యి మంది కరాటేదారులకు మెరిట్ సర్టిఫికెట్లతోపాటు మెడల్స్ ను అందించారు కట్ట కుమిటి టీం కట్ట టీం కుమిటి వెపన్ నాన్స్టాప్ కరాటే దో ఛాంపియన్షిప్ లో తమ విద్యార్థులు కరాటే లో చేరి తమ ప్రతిభను చాటుకున్నారని పేర్కొన్నారు ఈ సందర్భంగా భానుచందర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ముఖ్యంగా మహిళలకు యువతులకు తమ ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో ఉపయోగపడుతుందని అలాగే యువకులు కూడా కరాటే వల్ల చాలా ఉపయోగంగా ఉంటుందని అన్నారు కొన్ని కొన్ని పరిస్థితుల ప్రభావం వల్ల అమాంతంగా వచ్చిన ఆపదల నుండి రక్షణ కొరకు కరాటే ఉపయోగ ఉంటుందని ఆయన పేర్కొన్నారు జీవితంలో అనుకున్న సంఘటనల కారణంగా ఈ కరాటే వల్ల అత్యంత ముఖ్యమని అన్నారు కరాటే దాము మాస్టర్ తన జీవితకాలం అంతా కరాటే లో నిమగ్నమై ఎందరికో కరాటేను నేర్పించి తగిన ప్రాధాన్యత ఇస్తూ ప్రతిభను చాటుతున్నారని కొనియాడారు ఈ మెరిట్ గోల్డ్ మెడల్స్ తో పాటు ఆంధ్ర కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలలోని దాదాపు 1000 మంది కరాటేదారులకు మెరిట్ సర్టిఫికెట్స్ గోల్డ్ మెడల్ ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆంధ్ర కర్ణాటక నుంచి కరాటే మాస్టర్లు పాల్గొన్నారు.

మంచి నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి మున్సిపాలిటీ నీటి సరఫరా వెలిగిల్లు స్కీమ్ ఇంటెక్ వెల్ ఎగువ గొట్టివీడు మంచినీటి శుద్ధి కేంద్రాన్ని కమీషనర్ గంగాప్రసాద్ పరిశీలించారు. వెలిగిల్లు ఇంటెక్ వెల్ నందు మోటర్ల పని తీరు అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ లు పరిశీలించారు. గొట్టివీడు నీటిశుద్ధి కేంద్రం లో నీటి శుద్ధి పై ఆరా తీశారు. క్లోరిన్,ఆలమ్ వంటివి సరైన మోతాదులో వాడాలని సిబ్బందికి సూచించారు. వేసవి దృష్ట్యా ప్రజలకు నీటి సరఫరా లో అంతరాయం కలగకుండా పక్కా ప్రణాళిక చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈయన వెంట మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, వెలిగిల్లు వాటర్ స్కీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉచిత ప్రైవేట్ విద్య: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పేద విద్యార్థులకు ఉచిత ప్రైవేట్ విద్య రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ...జిల్లాలోని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలను కల్పించాలన్న ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టాన్ని ఈ విద్యా సంవత్సరం నుండి ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో ఖచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 12(1) (సి) ప్రకారం 2023-24 విద్యా సంవత్సరం నుండి జిల్లాలో ఐబి, ఐసిఎస్ఇ, సిబిఎస్ఇ, స్టేట్ సిలబస్‌లను అమలు చేస్తున్న అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలను కల్పించాలన్న ఆదేశాలను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఖచ్చితంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 25 శాతం సీట్లలో అనాథ బాలలు, వికలాంగులు, హెచ్ఐవి బాధిత కుటుంబాలకు చెందిన పిల్లలకు 5 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, ఓసి, బీసీ, మైనార్టీ వర్గాలలో నిరుపేదలకు 6 శాతం కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 350 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని, 2295 మందికి పైగా పేద విద్యార్థులు ఒకటో తరగతిలో ప్రవేశాలు పొందే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు 106 మంది పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇంకా 2189 మంది పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందన్నారు. జిల్లాలోని ఉప విద్యా శాఖాధికారులు, మండల విద్యా శాఖాధికారులు, సంబంధిత ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను, విలేజ్ వార్డు సచివాలయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు సహాయం చేయాలన్నారు. విద్యా సంవత్సరంలో 1వ తరగతిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేసేలా ఆదేశించారు. అర్హులైన విద్యార్థులు ప్రవేశాల కొరకు ఏప్రిల్ పదో తేదీలోపు %ఘఘఘ.ఎంవ.ఖజూ.స్రశీజ.ఱఅ/=జు% వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే సమీపంలో ఉన్న గ్రామ సచివాలయంలో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

పరీక్షా కేంద్రాలలో మౌలిక వసతుల పరిశీలన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పదవ తరగతి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి వీలుగా అన్నమయ్య జిల్లాలో పరీక్షా కేంద్రాలలో ఉన్న వసతుల గురించి పదవ తరగతి పరీక్షల రాష్ట్ర పరిశీలకులు మార్తాల వెంకట కృష్ణారెడ్డి ఆదివారం పరిశీలించారు. ఏప్రిల్ మూడో తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో రాసేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. నేలవారు పరీక్షలు ఎట్టి పరిస్థితుల్లో నిర్వహించరాదన్నారు. విద్యార్థులు పరీక్ష రాయడానికి బెంచీలు, త్రాగునీరు, వెలుతురు, ఫ్యాన్లు తప్పనిసరిగా పరీక్షా కేంద్రంలో ఉండాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా విద్యార్థులు వడదెబ్బకు గురి కాకుండా ఉండడానికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పరీక్ష కేంద్రాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఉప విద్యాశాఖ అధికారిని వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణ రణబేరి మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: ఏప్రిల్ 8వ తారీఖున మదనపల్లి పట్టణంలో బీటీ కళాశాల గ్రౌండ్ నందు జరుగు రాజ్యాంగ రక్షణ రణ బేరి మహాసభను జయప్రదం చేయాలని వీసీకే పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు కోరారు. రాజ్యాంగ రక్షణ రణభేరి ప్రచార రథం నేడు పీలేరు చేరుకోవడంతో ప్రచార రథాన్ని పీలేరు మండలంలోని పలు గ్రామాలు గూడరేవుపల్లి, మేళ్లచెరువు, తలుపుల, కోళ్ల ఫారం, ముదుపులవేముల గ్రామాలలో తిప్పి భారత రాజ్యాంగం పై జరుగుతున్న కుట్రలపై కళావాహిని కళాబృందం వారిచే పాటలు పాడించి ఉపన్యాసాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వీసీకే పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు పాత్రికేయులతో మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు నుండి లక్షల కోట్ల పెట్టుబడితో నిర్మించుకుంటూ వచ్చిన 339 ప్రభుత్వారంగా సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించడం జరిగిందని దీంతో దేశ ఆర్థిక వ్యవస్థకు జీవనాడులుగా ఉన్న స్టీలు పెట్రోలియం, గ్యాస్, విద్యుత్, మైనింగ్, ఎయిర్ పోర్టులు ,బొగ్గు, టెలికాం, షిప్పింగ్, రవాణా ఎలక్ట్రికల్ ఇతర అనేక రకాల భారీ ప్రభుత్వ రంగ సంస్థలు దేశంలో కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా విదేశాల్లో దాచుకున్న నల్లధనాన్ని దేశానికి తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షల జమ చేస్తానని చెప్పి ప్రజల చేత జనధన్ అకౌంట్ ఓపెన్ చేయించిన మోడీ అధికారం చేపట్టి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ఒకరి ఖాతాలో కూడా 15 లక్షలు వేయలేదని, భారతీయులు విదేశాల్లో దాచుకున్న 120 లక్షల కోట్ల నల్లధనంలో ఒక్క రూపాయి కూడా వెనక్కి తేలేకపోయారని వీరు విమర్శించారు. బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్పు చేసి మను స్మృతి ని రాజ్యాంగంగా తీసుకొచ్చేదానికి ప్రయత్నిస్తున్న కుట్రలను భగ్నం చేయడానికి" వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఈ రాజ్యాంగ రక్షణ రణ భేరి" మహాసభను నిర్వహిస్తున్నట్లు వీరు తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు, చిదంబరం ఎంపీ తోల్ తిరుమావళవన్, ప్రజా యుద్ధ నౌకర్ గద్దర్ ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, తోపాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి బహుజన మేధావులు హాజరవుతారని కావున ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు అంబేద్కర్ వాదులు హాజరై విజయవంతం చేయాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ముల్లంగి కృష్ణయ్య, ఎర్రబెల్లి మల్లికార్జున, మహేష్ ,మల్లేష్, బాబు, గిరి, మనోహర్, కళాకారులు వేమనారాయణ, సుహాసిని, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ దాచుకో దోచుకో తినుకో సిద్ధాంతో పరిపాలన సాగిస్తోంది

విశాలాంధ్ర -రామాపురం : రాష్ట్రంలో వైసీపీ పాలన దోచుకో దాచుకో తినుకో అనే సూత్రంపై పరిపాలన సాగిస్తున్నదని తెలుగుదేశం పార్టీ రాయచోటి నియోజకవర్గ ఇంచార్జ్ రమేష్ రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మండలంలోని సరస్వతి పల్లె గ్రామం హరిజనవాడ నాయుని వారి పల్లి ఉడుము వారి పల్లెలలో గడికోట భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం దోపిడి రాజ్యాంగం మారిందని రాష్ట్రంలో జగన్ ముఖ్యమంత్రి అయి నాలుగు సంవత్సరాలు అయినా ఎక్కడా అభివృద్ధి జరగలేదని ఆయన అన్నారు. పట్టణాల్లో గ్రామాలలో మౌలిక సదుపాయాలు సున్నా అని అన్నారు. కరెంటు డ్రైనేజీ విషయాల్లో వైకల్యం చెందిందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇచ్చిన ఆ డబ్బుని ఎంతసేపు తన పార్టీ కాంట్రాక్టర్లకు కట్టబెట్టి బిల్లులు చెల్లిస్తున్నదని ఆయన అన్నారు. రాష్ట్రంలో విపరీతమైన ధరలు పెరుగుదల కనబడుతున్న దని నిత్యవసర వస్తువులు కరెంటు పెరిగి ప్రజలకు కడు దుర్భరంగా తయారు చేస్తున్నదని ఆయన అన్నారు. గతంలో కంటే నాలుగు రెట్లు ప్రజలపై భారం మోపుతున్నాడని నవరత్నాల పేరుతో ప్రజల్లో కొంతమందికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అర్హులకు అందడం లేదని వారిలో వాలంటీర్లు నాయకుల ప్రమేయం మెండుగా ఉందని ఆయన అన్నారు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని జాబ్ కేలండర్ ఊసే లేదని కొత్త పరిశ్రమలు శూన్యమని కొత్త పెట్టుబడులు లేవని ప్రతి కార్యక్రమానికి అవినీతి తాండవిస్తుందని ప్రజలకు సొంత ఇల్లు అనే పేరుతో ఆర్భాటంగా చెప్పి లబ్ధిదారులు ఇసుక మట్టి కంకర లపై ముక్కు పిండి వసూలు చేస్తున్నారని జగన్ పరిపాలన విధానం రివర్స్ పరిపాలనగా ఉందని అన్నారు. తాను రివర్స్ టెండర్లు పిలిపిస్తానని రివర్స్ పరిపాలన చేస్తున్నాడని అన్నాడు. మద్యం కొనుగోలు షాపుల్లో ఎక్కడ కూడా కొనుగోలు చేసినట్లు రసీదులు లేవని అవినీతికి పెద్ద ఎత్తున ఇదే తారకనమని ఆయన ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వంలో దోచుకో దాచుకో తినుకో అనే సూత్రాన్ని అవలంబిస్తున్నారని అభివృద్ధి పేరుతో కమిషన్ల దండ సాగుతుందని ఆయన అన్నారు. చెరువుల అభివృద్ధి పనులతో ఒకే ఒక కాంట్రాక్టర్కు 270 కోట్లు కట్టబెట్టి కమీషన్ల దండా సాగిస్తున్నాడని అన్నారు ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఓటర్లను డబ్బు ఎర చూపించి ప్రలోభ పెట్టాలని వైసీపీ ప్రభుత్వానికి చదువుకున్న పట్టభద్రులు తగిన బుద్ధి చెప్పారని రమేష్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అవినీతి అరాచక పాలన నిర్మూలించేందుకు ఎప్పుడు ఎలక్షన్లు వస్తాయా వైసీపీ పాలనను ఇంటికి సాగనంపుదామా అనే ఉద్దేశంతో ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి, రాజంపేట అధికార టిడిపి ప్రతినిధి చంద్రమౌళి, అన్నమయ్య జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు దివ్య కుమార్ రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జి రామకృష్ణ గౌడ్, తెలుగుదేశం మండల యూత్ కన్వీనర్ నాగభూషణ్ రెడ్డి, అనంత పద్మనాభ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, అన్నయ్య బాబు మోహన్ నాయుడు, శివయ్య, మహేష్, నరేంద్ర రెడ్డి యూనిట్ ఇంచార్జ్ ఈశ్వర్ రెడ్డి వెంకట్రాంరెడ్డి భవనం వెంకటరామిరెడ్డి వాసుదేవరాయణి బొంకు రామిరెడ్డి యం.వీ రాజు ఈశ్వరయ్య వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేసిన జగన్ రెడ్డి

ఉపాధి లేక వ్యాసనాలకు బానిసలవుతున్న యువత
కమిషన్ కక్కుర్తితో పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు పరార్ - బత్యాల

విశాలాంధ్ర-రాజంపేట : తాము అధికారంలోకి రాగానే యువతకు 2.30 ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రగల్బాలు పలికి అధికారంలోకి రాగానే జగన్ రెడ్డి ఉద్యోగాలు కల్పించడంలోనూ, పరిశ్రమలను స్థాపించడంలోనూ పూర్తిగా విఫలమై నిరుద్యోగులను మిట్ట నిలువునా మోసం చేశారని., కమిషన్ల కక్కుర్తి తో పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు పరారవుతున్నాయని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు రాష్ట్ర ప్రభుత్వం తీరు పైన తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ ఉపాధి ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డట్లు పార్లమెంటు సాక్షిగా కేంద్రమంత్రి తెలిపారని అన్నారు. సి.ఎం.ఐ.ఇ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 ఏప్రిల్ నాటికి 4.0 శాతం ఉన్న నిరుద్యోగిత 2022 డిసెంబర్ నాటికి 7.7 శాతానికి పెరిగిందని అన్నారు. టిడిపి ఐదేళ్ల పాలనలో పరిశ్రమలు స్థాపించి 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని నాటి వైసీపీ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి అసెంబ్లీలో తెలియజేశారని అన్నారు. కానీ నాలుగేళ్ల వైసిపి పాలనలో యువతకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో సమాధానం చెప్పాలని అన్నారు. టిడిపి హయాంలో రెండు సార్లు డీఎస్సీ నిర్వహించి 18 వేల ఉద్యోగాలు కల్పించారని, ప్రతి ఏటా డీఎస్సీ అన్న జగన్ రెడ్డి ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగమైనా భర్తీ చేశారా అని ప్రశ్నించారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టులు కల్పిస్తామన్న జగన్ రెడ్డి ఎన్ని కాంట్రాక్టులు ఇచ్చారో ఎంతమందిని కాంట్రాక్టర్లుగా తయారు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రతినెల 6 లక్షల మంది నిరుద్యోగ యువతకు ముఖ్యమంత్రి యువ నేస్తం ద్వారా రూ 2 వేలు నిరుద్యోగ భృతి కల్పిస్తే జగన్ రెడ్డి దానిని కూడా రద్దు చేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్లను రద్దుచేసి నిరుద్యోగుల పొట్ట కొట్టారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు 25 మంది రాజ్యసభ సభ్యులను అందిస్తే కేంద్రం మెడలు వంచైనా ప్రత్యేక హోదా సాధిస్తాం అన్న జగన్ రెడ్డి హోదా ఏమైందో తెలపాలని ప్రశ్నించారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలో యువత గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి వ్యసనాలకు బానిసలై జీవితాలను పాడు చేసుకుంటున్నారని.. జగన్ రెడ్డి పాలనలో గంజాయి అక్రమ రవాణాలో ఏపీ నెంబర్ వన్ స్థానంలో ఉందని ఎన్సీబీ నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో నివేదిక చెబుతోందని అన్నారు. 2021 లో గంజాయి, మత్తుపదార్థాలకు బానిసలై రాష్ట్రంలో 571 మంది యువత ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఎన్సిఆర్బి నివేదిక చెబుతోందని తెలిపారు. జగన్ రెడ్డి అసమర్థ పాలన కారణంగానే యువత భవిత ప్రశ్నార్థకంగా మారిందని, ఇప్పటికైనా యువతను మోసం చేయడం మాని వెంటనే ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, సీనియర్ నాయకులు చెన్నూరు సుధాకర్, మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, హరీష్ కుమార్, తెలుగు మహిళా నాయకురాలు అనసూయమ్మ, మిరియాల జ్యోతి, మైనారిటీ నాయకులు అబూబకర్, జడ శివ, జ్యోతి శివ తదితరులు పాల్గొన్నారు.

హిందూ సామ్రాజ్య స్థాపనే లక్ష్యం

విశాలాంధ్ర - రాజంపేట: హిందు త్వం తో పాటు ధర్మాన్ని రక్షించడానికి ప్రతి హిం దువు సంకల్పం తీసు కోవాలని, హిందూ సామ్రాజ్య స్థాపనే అం దరి లక్ష్యం కావాలని, హిందూ సమాజం కోసం ఆలోచించే శాసన వ్యవస్థను తీసుకురావడమే నా లక్ష్యం అని అన్న మయ్య జిల్లా గోరక్ష సహా ప్రముఖ వర్తిబోయిన శ్రీధర్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని సరస్వతి విద్యా మందిరంలో విశ్వహిందూ పరిషత్, దక్షిణాంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నెలవారీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విహెచ్పి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలిగి వ్యాసరాజు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గ్రామోత్సవ కార్యక్రమాలను బాగా నిర్వహించాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గో సంరక్షణ సేవాసమితి ఆధ్వర్యంలో నిరంతర సేవా కార్యక్రమాలు చేస్తున్న రాజంపేట పట్టణ కేంద్రానికి చెందిన వర్తిబోయిన శ్రీధర్ ను అన్నమయ్య జిల్లా గోరక్ష సహా ప్రముఖ గా నియమించారు. వీరితోపాటు మరికొందరు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పోకల ప్రభాకర్, కోశాధికారి రమణారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డయ్య రాజు,జిల్లా సత్సంగ ప్రముఖ లోకేష్, రాయ చోటి నగర అధ్యక్షులు హరినాథ నాయుడు పురుషోత్తమ నాయుడు, రాజంపేట నగర కార్యకర్తలు చినేపల్లె చెంగయ్య, నగర కార్యదర్శి సి శ్రీనివాసులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు బి సుబ్రమణ్యం, రవిశంకర్ పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో తండ్రీ, కొడుకుపై కత్తులతో దాడి

విశాలాంధ్ర-మదనపల్లి : వాల్మీకిపురంలో తండ్రీ కొడుకుపై ప్రత్యర్థులు కత్తిలతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఘటనపై వాల్మీకి పురం పోలీసులు, బాదితుల కథనం.. మండలం లోని ఇందిరకాలనీలో వుండే ఆంజప్ప55, కొడుకు హరికృష్ణ30 శనివారం రాత్రి శ్రీరామ నవమికి చాందిని బండికి డిజే కట్టారు. గుడి వద్దకు ఊరే గింపుగా వెళ్లడంతో విఠలానికి చెందిన కిషోర్ వర్గీయులు ముందుగా మా బండి వెళ్లాలని గొడవచేశారు. రాత్రి పోలీసులు కల్పించుకుని గొడవనే సత్యమనిపారు. అనంతరం ఆదివారం ఉదయం ఇంట్లో ఉన్న తండ్రి కొడుకుపై విఠలానికి చెందిన కిషోర్, ప్రతాప్, రాజు వర్గీ యులు ఇందిరా కాలనీకి చేరుకుని తండ్రి కొడుకు ఆన్ జప్పా హరికృష్ణలపై కత్తితో పొడచి హత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబీకులు అడ్డుకొని శతకాత్రులను చికిత్సలు నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పెద్దమ్మ చికిత్సలు అనంతరం వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని మెరుగైన వైద్యం కోసం వెంటనే మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. కాగా మదనపల్లి అత్యవసర విభాగం వైద్యులు ఇద్దరికీ ప్రథమ చికిత్సలు అందించి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రియాకు వెళ్లాలని సూచించారు. కుటుంబ సభ్యులు తండ్రి కొడుకులను వెంటనే తిరుపతికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాల్మీకిపురం పోలీసులు తెలిపారు.

యువతను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-మదనపల్లి: మద నపల్లి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మదనపల్లి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీకి ప్రతి సంవత్సరం జనవరి 1న జాబ్ క్యాలెండర్ అంటూ యువతను మోసం చేస్తున్నారన్నారు, ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, మన రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాక, కనీసం స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం కూడా ఇవ్వకపోవడం , గతంలో నిరుద్యోగ యువతకు ఇస్తున్న నిరుద్యోగ భృతిని కూడా తొలగించడం చాలా దారుణం అన్నారు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని నాటి మంత్రి మేకపాటి గౌతంరెడ్డి స్వయంగా అసెంబ్లీలో చెప్పడం జరిగిందన్నారు. గత తెలుగుదేశం పార్టీ పాలనలో యువతకు పెద్దపీట వేసి డీఎస్సీ అయితే ఏమి ఐటీ ఉద్యోగాలు అయితే ఏమి ఏ ఏ రంగంలో అభివృధి జరిగిందో పత్రికా ముఖంగా నిరూపించటానికి మేము సిద్ధం ఈ వైసిపి ప్రభుత్వం సిద్ధమా అని ప్రశ్నించారు.

సుబ్బమ్మకు ఘన నివాళులర్పించిన ఆకేపాటి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి రాయవరం గూగల సుబ్బమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి చిత్రపటానికి పూలుచల్లి ఘన నివాళులు అర్పించారు. వీరబల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రఘురామయ్య, వైస్ ఎంపీపీ రాయవరం కదిరి చేను రెడ్డమ్మ ఆహ్వానం మేరకు మండల ఉపాధ్యక్షురాలు రెడ్డమ్మ మేనత్త పెద్ద కర్మ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు ఆయన వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబల్లి మధన్ రెడ్డి, సుండు పల్లి మండల నాయకులు జిల్లా సంయుక్త కార్యదర్శి యర్రపురెడ్డి ఆరంరెడ్డి, మైనార్టీ నాయకుడు కరిం బాషా,మోహన్ రెడ్డి, పాముల ఆనంద్‌కుమార్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభావతమ్మకు ఘన నివాళి అర్పించిన మదన్‌రెడ్డి: సుండుపల్లె మండలం తిమ్మారెడ్డి గారి పల్లెకు చెందిన వడ్డే ప్రభావతమ్మకు రాజంపేట నియోజకవర్గ వైసీపీ నేత గాలివీటి విజయసాగర్ రెడ్డి ఘన నివాళులర్పించారు. వారి దశదిన కర్మ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి క్షేమ సమాచారాల్ని తెలుసుకున్నారు.

8న జరిగే రాజ్యాంగ రక్షణ రణభేరి సన్నాహక కార్యక్రమం

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: వీసీకే పార్టీ ఆధ్వర్యంలో ఈనెల ఎనిమిదో తేదీన జరిగే రాజ్యాంగ రక్షణ రణభేరి కార్యక్రమం సన్నాహకంగా ఈరోజు మదనపల్లి రాజ్ భవన్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, అడ్వకేట్స్ మరియు ప్రజా సంఘాలు ఆర్ జి ఎస్ ఉద్యోగ సంఘాలు, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ ఆధునిక స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామిక విప్లవం ప్రారంభించి ఈ దేశ పౌరులందరికీ కుల మత లింగ ప్రాంత భాషభేదం లేకుండా మానవ హక్కుల పౌర హక్కుల కోసం పోరాడి రాజ్యాంగబద్ధం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, అసమానత్వమే బ్రాహ్మణవాదంపై తన జీవితాంతం రాజీలేని పోరాటం చేసిన గొప్ప యోధుడని వీరు పేర్కొన్నారు విదేశాల నుండి వచ్చిన బ్రాహ్మణవాదం ఈ దేశం మూలవాసులైన బహుజనులని మరియు ప్రగతిశీల శక్తులని కులం పేరుతో మతం పేరుతో విభజించి రాజకీయం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కు ప్రాంతాల నుండి సమీకరణ చేసి మనువాదంపై ఉక్కు పాదం మోపి భారత రాజ్యాంగాన్ని రక్షించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి సి కె పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్ , విసికె నాయకులు, భారతీయ అంబేద్కర్ సేన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి
మరొకరికి గాయాలు

విశాలాంధ్ర- మదనపల్లి : మదనపల్లి పుంగనూరు రోడ్డులోని పసినికొండ గంగమ్మ గుడి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్టేక్ చేయబోయిన విద్యార్థుల బైకు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో అక్కడికక్కడే సాఫ్ట్వేర్ ఇంజనీర్ దుర్మరణం చెందగా, మరో యువకుడిని పరిస్థితి విషమించింది. ఆదివారం సాయంత్రం చోటు చేసుకున్న ఈ విషాదకర ఘటనపై రూరల్ పోలీసుల కథనం ఇలా ఉంది.. మదనపల్లి పట్టణం నిమ్మనపల్లిసర్కిల్, లింగన్న గారి వీధిలో కాపురం ఉంటున్న బాడీ బిల్డర్ మస్తాన్ కుమారుడు పఠాన్ అఫ్రోజ్ 23, బీటెక్ పూర్తి చేసి బెంగళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నాడు. రంజాన్ పండుగ సందర్భంగా ఇంటికి వచ్చిన అఫ్రోజ్ పుంగనూరు మండలం ఈడిగి పల్లి పంచాయతీ బారాడపల్లి లో ఉంటున్న తన మిత్రుడు పవన్ ను చూడటానికి ఉదయం బైకులో వెళ్ళాడు. సాయంత్రం దాకా ఇద్దరూ సరదాగా బారాడపల్లిలో గడిపారు. సాయంత్రం తిరిగి మదనపల్లికి బైక్ లో పవన్ పవన్ ను కూర్చోబెట్టుకుని అఫ్రోజ్ మదనపల్లి కి వస్తుండగా మార్గమధ్యంలోని మదనపల్లి బసనకొండ గంగమ్మ గుడి వద్ద ముందు వెళ్తున్న వాహనాన్ని అధిగమించబోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అఫ్రోజ్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఇతనితో పాటు తీవ్రంగా గాయపడిన పవన్ తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకోవడంతో బాధితున్ని స్థానికులు జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్సల అనంతరం అతని పరిస్థితి విషమించడంతో కుటుంబీకులు మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం పవన్ పరిస్థితి క్రిటికల్ గా ఉందని, చనిపోయిన అఫ్రోజ్ మృతదేహాన్ని మదనపల్లి జిల్లా ఆసుపత్రిలోని మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించనున్నామని, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. సాఫ్ట్వేర్ ఇంజనీర్ అయిన తన బిడ్డ చనిపోయాడు అన్న మరణ వార్త తెలియగానే అఫ్రోజ్ తల్లి జిల్లా ఆస్పత్రికి చేరుకుని కన్నీరు మున్నీరుగా వినిపించడం చూపరుల హృదయాలను తీవ్రంగా కలిసివేసింది. ఆమెను ఓదార్చడం ఎవరి తరం కాలేదు.

జీఓ 52ను రద్దు చేయాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బి అమ్రూ నాయక్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది . ఈ మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న జీవో నెంబర్ 52 ద్వారా బోయ వాల్మీకి బెంతు కులాలను ఎస్టీ జాబితాలోనికి కలపాలి అనడం అమానుషమన్నారు. మనకు రాజ్యాంగం లోని ఆర్టికల్ 342 లో పొందుపరిచిన ఎస్టీలను ప్రత్యేకంగా వారి వ్యవహారాలు జీవన విధానాలు ప్రత్యేక ంగా ఆర్థికంగా విద్య పరంగా వీరిని గుర్తించి ఎస్టీ జాబితాలో చేర్చబడిందని కానీ ప్రభుత్వం కొత్తగా సిఫారసు చేయబడిన వాల్మీకి బోయ బేంతు కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలనుకోవడం అమానుషమన్నారు. ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ ఎస్టీ కులాల వారి ని సామాజికంగా ఆర్థికంగా స్థితిగతులను ప్రత్యక్షంగా గమనించకుండా ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం సరైనది కాదు ప్రభుత్వానికి అనుకూలంగా జాబితాను ఇవ్వడం సరైనది కాదు ఇది చాలా బాధాకరం దురదృష్టకర మైనవిషయమన్నారు. అలాగే రాష్ట్రంలో మన గిరిజన ప్రజాప్రతినిధులు మరియు ఎస్టీ కమిషన్ ఏమాత్రం పట్టి పట్టినట్టు వ్యవహరించడం బాధాకరమైన విషయమన్నారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం స్టేట్ లెవెల్ కమిటీ ప్రకటించిన కార్యచరణ 12 నాలుగు 2023 తేదీ నుండి 5 2023 వరకు వివిధ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సేవా సంఘం అధ్యక్షులు అమ్రునాయక్ ప్రధాన కార్యదర్శి బిల్లు నాయక్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రవీందర్ నాయక్ మరియు యువజన సెక్రెటరీ అశోక్ నాయక్ మరియు ఇతర బంజారా సంఘ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న స్మార్ట్ టౌన్ షిప్

- ఎం ఐ జి లే ఔట్ శోభను పెంచేలా రహదారి నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులు ...
- జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ కు రూ 9.70 కోట్ల నిధులతో భూమి పూజ
- పాల్గొన్న ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగనన్న స్మార్ట్ టౌన్ షిప్- మిడిల్ ఇన్ కం గ్రూప్ లే ఔట్ శోభను పెంచేలా రోడ్డు నిర్మాణాలను, ఇతర అభివృద్ధి పనులను చేపడతామని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.రాయచోటి పట్టణ బైపాస్ రోడ్డు నందు సాయి ఇంజనీరింగ్ కళాశాల వెనుక భాగంలో ఆదివారం ఎం ఐ జి లే ఔట్ కు వెళ్లే దారిలో 2.9 కీమీ మేర డబుల్ లైన్ తారు రోడ్డు నిర్మాణాలకు జరిగిన భూమి పూజలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్ర అభివృద్ధిలో స్మార్ట్ టౌన్ షిప్ ఒక కలికితురాయిల ఉండేలా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ నాలుగు వందల ప్లాట్లు ఏర్పాటు కానున్నాయన్నారు. రహదారి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి,మండల బిసి నాయకులు పల్లపు రమేష్, ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, అనూడ వైస్ చైర్మన్ వై ఓ నందన్,మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్,పబ్లిక్ అండ్ హెల్త్ డిఈఈ సతీష్, ఏఈఈ సుబ్బరాయుడు, మున్సిపల్ ఆర్ ఐ మల్లికార్జున, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా చైర్మన్ బేపారి మహమ్మద్ ఖాన్, సర్పంచ్ తిరుపాల్ నాయుడు, కౌన్సిలర్లు సుగవాసి ఈశ్వర్ ప్రసాద్,సుగవాసి శ్యామ్, కొలిమి ఛాన్ బాష,ఫయాజ్ అహమ్మద్,షబ్బీర్,గౌస్ ఖాన్, అన్నా సలీం,అయ్యవారు రెడ్డి,రత్నాకర్ రెడ్డి, మూసా,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, జావీద్,అమీర్,సతీష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ఆ రెండు కుటుంబాల కోసం
బలిజపల్లె గంగమ్మ జాతర శాశ్వతంగా ఆగిపోవాల్సిందేనా?

- జాతర కోసం ఎదురు చూస్తున్న లక్ష మందికి పైగా భక్తులు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న నిర్వాహకులు

విశాలాంధ్ర -రాజంపేట: కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం బలిజ పల్లెలో వెలిసిన అమ్మవారు.బలిజ పల్లె గంగమ్మ తల్లికి సాంప్రదాయంగా సమర్పించే సాంగ్యాల విషయంలో రెండుకుటుంబాల మధ్య తలెత్తిన వివాదం వల్ల జాతర శాశ్వితంగా ఆగిపోవాలా? అంటూ అమ్మవారి భక్తులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతర నిర్వహణలో బలిజపల్లె, తుమ్మల అగ్రహారం, నారపురెడ్డిపల్లె గ్రామాలకు చెందిన వారికి భాగస్వామ్యం ఉంది. అయితే ఈ మూడు గ్రామాలకు చెందిన నిర్వాహకులు కానీ, ప్రజలు కానీ జాతర జరిగే పరిస్థితులు కనుచూపు మేర కనపడని పరిస్థితికి వచ్చినా జోక్యం చేసుకోక పోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. జాతరలో అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకునేందుకు సర్వం సిద్ధం చేసుకొని ఉన్న భక్తులు నిర్వాహకుల తీరు పై తీవ్ర స్థాయిలో పెదవి విరుస్తున్నారు. ఇదిలా ఉంటే ఏదైనా గ్రామాల్లో సమస్య వచ్చినప్పుడు ఆ గ్రామంలో పెద్దరికంగా ఉన్నవారు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరిస్తారు. అయితే లక్ష మందికి పైగా గంగమ్మ తల్లి భక్తుల విశ్వాసానికి సంబంధించిన జాతర విషయంలో పై మూడు గ్రామాలకు చెందిన నిర్వాహకులు, పెద్ద మనుషులు జాతర గురించి పట్టించుకోక పోవడం భక్తులను విస్మయానికి గురిచేస్తోంది. అసలు ఆ మూడు గ్రామాల్లో పెద్ద మనుషులు అంటూ ఉన్నారా? లేరా? అని పలువురు భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ సాంగ్యాల విషయంలో వివాదాలకు పోతున్న వారి మధ్య బలిజపల్లె, తుమ్మల అగ్రహారం, నారపురెడ్డిపల్లెలకు చెందిన మిగతా నిర్వాహకులు సయోధ్య కుదర్చలేకుంటే సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోవచ్చుకదా? అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఆ మూడు గ్రామాలకు చెందిన మిగతా నిర్వాహకులు జాతర గురించి పట్టించు కోకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండటంతో అసలు వారు జాతర చేయాలనుకుంటున్నారో? లేదో? ఏదో ఒక విషయం వెల్లడించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఏడాదికి లక్షల్లో అమ్మవారికి డబ్బు వేస్తున్న భక్తులు
గుట్టు చప్పుడు కాకుండా మాయమవుతున్న వైనం..

బలిజపల్లెలో స్వయంభుగా వెలసిన గంగమ్మ తల్లిని దర్శించుకునేందుకు ప్రతి ఆదివారం, గురువారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు. ఈ కారణంగా బలిజపల్లె గ్రామం చిన్నపాటి జాతరను తలపిస్తుంది. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు తమ మొక్కుబడులను చెల్లించు కోవడంలో భాగంగా పక్కనే ఉన్న పోతులరాజు గుడిలో డబ్బులు వేస్తారు. ఈ విధంగా వచ్చే డబ్బులు నెలకు దాదాపు 50 వేల వరకు ఉంటుందని అంచనా. ఈ లెక్క ప్రకారం ఏడాదికి దాదాపు 6 లక్షల వరకు అమ్మవారికి భక్తుల ద్వారా వస్తుంది. అయితే ఈ డబ్బులను రాత్రి పూట గట్టు చప్పుడు కాకుండా ఎవరికి వాళ్ళు తీసుకు వెళ్లి పోతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

అధికారులు దృష్టి సారిస్తే మున్సిపాలిటీకి లక్షల్లో ఆదాయం..

ఏదైనా ఆలయాలకు సంబంధించి లక్షల్లో ఆదాయం వస్తే ఆ డబ్బులు ప్రైవేట్ వ్యక్తుల పరం కాకుండా ప్రభుత్వం సద్వినియోగ పరిచేందుకు చర్యలు తీసుకుంటుంది. అదే విధంగా బలిజపల్లె గంగమ్మ తల్లికి వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వ అధికారులు సద్వినియోగ పరిచేందుకు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ప్రభుత్వం తరపున హుండీలు ఏర్పాటు చేస్తే అమ్మవారి ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అధికారులు హుండీలు ఏర్పాటు చేస్తే మొక్కుబడులు ఉన్న భక్తులు అమ్మవారికి బంగారు, వెండి ఆభరణాలు వంటివి కూడా హుండీలో వేస్తారు. గతంలో హుండీలు ఉన్నప్పుడు అమ్మవారికి భక్తులు బంగారు చైన్ లు వంటివి సమర్పిస్తుండే వారని ప్రజలు ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. అందువల్ల గంగమ్మ తల్లికి వచ్చే ఆదాయం పరుల పాలు కాకుండా అధికారులు తగు చర్యలు తీసుకుంటే ప్రభుత్వానికి అనధికారికంగా అయినా ఆదాయం సమకూరుతుంది. గంగమ్మ తల్లి వెలసిన బలిజపల్లె గ్రామం మున్సిపాలిటీపరిధిలో ఉన్నందున అమ్మవారికి వచ్చే ఆదాయాన్ని మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించవచ్చు. అంతే కాకుండా అది, గురువారాల్లో పెద్ద ఎత్తున తరలి వచ్చే భక్తులకు అల్పాహారం, అన్నదానం, మంచినీటి సౌకర్యం, వేకువ జామున వచ్చే భక్తులకు అమ్మవారి సన్నిధికి నలువైపులా మరింత లైటింగ్ సౌకర్యం వంటివి కూడా కల్పించవచ్చు. ఏదీ ఏమైనా కొంత మంది నిర్వాహకుల తీరు కారణంగా బలిజపల్లె గంగమ్మ తల్లి జాతర విషయమే కాక, మిగతా విషయాలు కూడా అస్తవ్యస్తంగా ఉన్నందున డివిజన్ స్థాయి అధికారులు తగు చర్యలు తీసుకొని చక్కదిద్దాలని భక్తులు కోరుతున్నారు. గంగమ్మ తల్లికి వచ్చే ఆదాయం సద్వినియోగ పరిచేందుకు డివిజన్ స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ ఉద్యోగులనే ఒక కమిటీగా వేయాలని భక్తులు కోరుతున్నారు.

జాతర చేసి హుండీలు పెడితే
ఒక్క రోజులోనే 3 లక్షలకు పైగా వచ్చే అవకాశం

జాతర విషయంలో రెండు కుటుంబాల మధ్య తలెత్తిన వివాదం చిలికి, చిలికి గాలివానలా తయారయ్యి చివరకు జాతర కూడా జరిగే పరిస్థితులు కూడా లేకపోవడంతో అధికారులు కలుగ చేసుకొని జాతర చేసి హుండీలు ఏర్పాటు చేస్తే 3 లక్షలకు పైగా ఆదాయం సమకూరే అవకాశం ఉంటుంది. ఇక జాతరను మొక్కుబడి ఉండే భక్తులు సొంత ఖర్చులు పెట్టి చేయిస్తుంటారు కనుక హుండీల ద్వారా వచ్చే ఆదాయం అభివృద్ధి పనులకు ఉపయోగించ వచ్చు. అందువల్ల ప్రతి ఏడాది నిర్వాహకుల వివాదాలతో సంబంధం లేకుండా జాతర చేసుకునేందుకు వీలవుతుందని భక్తులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

ఒక్క అవకాశం అంటూ యువతకు మోసం చేసిన జగన్
- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వైసిపి పుట్టుకే మోసమని ఒక్క అవకాశం ఇవ్వండి అని జగన్ రెడ్డి యువతకు పెద్ద మోసం చేశాడని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ ప్రతి ఏటా జనవరి ఒకటో తేదీన జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్ బాలు పలికిన జగన్ రెడ్డి నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు నోటిఫికేషన్లు లేక రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాక స్వయం ఉపాధికి ప్రభుత్వం నుండి సహకారం లేక యువత భవిత ప్రశ్నార్ధకంగా మారిందన్నారు ఉపాధి ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడున్నర ఏళ్లలో 21575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంటు సాక్షిగా కేంద్రమంత్రి చెప్పారన్నారు. సీఎం ఐ ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 ఏప్రిల్ నాటికి 4.0% ఉన్న నిరుద్యోగశాతం డిసెంబర్ 2022 నాటికి 7.7 శాతం పెరిగిందన్నారు టిడిపి ఐదేళ్ల పరిపాలనలో పరిశ్రమల ద్వారా 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అసెంబ్లీలో చెప్పారన్నారు. కానీ నాలుగేళ్ల వైసిపి పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. కమిషన్ల కక్కుర్తితో మూడున్నర ఏళ్లలో 97 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగూ రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మంది యువత ఉపాధికి గండి కొట్టడం జరిగిందన్నారు. అమరావతి నిర్మాణంతో 15 లక్షల ఉద్యోగాల కల్పనకు చంద్రబాబు నాయుడు గారు శ్రీకారం చుడితే జగన్ రెడ్డి అమరావతి నీ నిర్వీర్యం చేశారన్నారు. టిడిపి పాలనలో రెండుసార్లు డిఎస్సి నిర్వహించి 18 వేల ఉద్యోగాలు ఇచ్చారన్నారు కానీ ప్రతి ఏటా మెగా డీఎస్సీ అన్న జగన్ రెడ్డి ఒక టీచర్ ఉద్యోగం కూడా భర్తీ చేయలేదన్నారు. ఐటి అభివృద్ధితో 34 వేల ఉద్యోగాలు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా టిడిపి ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు జగన్ రెడ్డి ఐటీ కంపెనీలను తరిమేసి అక్రమ కేసులతో స్కిల్ డెవలప్మెంట్ ని నిర్వీర్యం చేశారన్నారు నిరుద్యోగ యువతకు ప్రభుత్వం పనుల్లో కాంట్రాక్టులు ఇస్తానన్న జగన్ రెడ్డి ఎంతమందికి కాంట్రాక్టులు ఇచ్చారు అని సమాధానం చెప్పాలన్నారు చంద్రబాబు నాయుడు గారు ఆరు లక్షల మంది నిరుద్యోగ యువతకు 2 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ప్రతినెల ఇచ్చారన్నారు జగన్ రెడ్డి నిరుద్యోగ భృతి రద్దు చేశారన్నారు. జగన్ పాలనలో ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలో యువత గంజాయి డ్రగ్స్ మాఫియా మద్యం వంటి వ్యవ సనాలకు బానిసలుగా మారి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారు అన్నారు. జగన్ పాలనలో గంజాయి అక్రమ రవాణాలో ఏపీ నెంబర్వన్ స్థానంలో ఉందని ఎన్సీబీ నార్కొటిక్ కంట్రోల్ బ్యూరో నివేదిక చెబుతుందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఇకనైనా యువతను మోసం చేయడం మాని వెంటనే ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సందేపల్లి మండల టిడిపి సీనియర్ నాయకుడు దుద్యాల రమేష్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు జయచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

కర్ణాటక ఎన్నికల్లో బిజెపికి మద్దతు ఇచ్చే వైసిపి,టిడిపి దొందు దొందే!

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కర్నాటక ఎన్నికల్లో వైసీపీ, టీడీపీ రెండు పార్టీలు బీజేపీ మీద తమ విధేయత చాటుకుంటాయా లేదా అన్న దానిపై సస్పెన్స్ పెరుగుతోంది. ఇప్పటికే ఈ రెండు పార్టీల్ని బీజేపీ నేతలు సంప్రదించడం సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ మొదలుపెట్టారన్న ప్రచారం కూడా జరుగుతోందనీ అన్నమయ్య జిల్లా డిసిసి మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. వైసీపీకి అయితే కర్నాటకలో బీజేపీకి 100 సీట్లు గెలిపించే బాధ్యత ఇచ్చారని సీపీఐ నారాయణ చెబుతున్న విషయం. తాజాగా ఢిల్లీలో వైఎస్ జగన్ అమిత్ షా తో భేటీ అయిన సందర్భంగా ఈ టార్గెట్ ఇచ్చారని నారాయణ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం అందరికీ తెలిసిందే అని చెప్పారు. ఆదివారం అన్నమయ్య డిసిసి మైనార్టీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశాన్ని సర్వనాశనం చేసిన కేంద్ర ప్రజా వ్యతిరేక బిజెపి పాలనలో ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలు అనేక సమస్యల సుడిగుండంలో చిక్కుకొని ఆకలి దప్పికలతో అల్లాడుతుంటే బీజేపీకి మద్దతు ఇస్తామని చెప్పే పార్టీలకు కాస్తయినా సిగ్గు,షరం ఉండాలి అంటూ ఆ రాజకీయ పార్టీలపై ఆయన మండిపడ్డారు. ఇతర రాష్ట్రాల నాయకులు బిజెపికి మద్దతు పలికి కర్ణాటక లోని నియోజకవర్గాల్లో ప్రచారానికి వెళ్ళితే అక్కడి మైనార్టీ ప్రజలు తరిమి కొడతారన్న విషయాన్ని వారు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎన్ని పార్టీలు కలిసిన కర్ణాటక మైనార్టీ ప్రజలు కాంగ్రెస వెంట ఉంటారన్న నిత్య సత్యాన్ని గ్రహించాలన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన రాజకీయ పార్టీ కాదు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ. దేశం కోసం ప్రాణాలను అర్పించింది. ఎన్నో త్యాగాలు చేసింది.ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ముందు అన్ని పార్టీలు బలాదూర్ అని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో మొన్న జరిగిన 'హిజాబ్'ఆ ఒక్క సంఘటన చాలు కాంగ్రెస్ కు ఓటు వేసి బిజెపిని, బిజెపి మద్దతు దారులను తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. సెంటిమెంట్ కు లొంగి ఓటు వేయడానికి ఆంధ్రప్రదేశ్ అమాయక ప్రజలు కాదు. కర్ణాటక ప్రజలు తెలివైన వారని ఆయన కితాబు ఇచ్చారు. వచ్చే నెల జరిగే కర్ణాటకఎన్నికల్లో135నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఘనవిజయం సాధిస్తారని ఆయన ఆశావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి మైనార్టీ కార్యదర్శి యహియా బాష, పట్టణ మైనారిటీ అధ్యక్షుడు, విక్టోరియా మన్సూర్, మైనార్టీ నేతలు హాఫీజుల్లా, వసీం తదితరులు పాల్గొన్నారు.

సదా మీ సేవ సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం సదా మీ సేవ సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం చేసినట్లు సంస్థ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో రక్తం కొరతతో ఎవరు బాధపడకూడదన్న ఉద్దేశంతో పదిమంది యువకులతో రక్తదానం చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని ఆసుపత్రి సూపర్డెంట్ చంద్రశేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మహేశ్వర రాజు, ఆసుపత్రి చంద్రమోహన్, ప్రమీలమ్మ సంస్థ సభ్యులు నగేష్, మోహన్, సాయి, బర్కత్, నరేష్ శివ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

3 న కలెక్టరేట్లో ప్రజాఫిర్యాదుల స్వీకరణ స్పందన

- మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారం దొరకని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రావాలి
- అధికారులతో సహా ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి
- కలెక్టర్ గిరీష పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ నెల 3వ తేదీ సోమవారం ఉదయం 10.00గం.ల నుండి "స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా.. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు. అలాగే స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఏ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వైసీపీ నాయకుల దౌర్జన్యాలకు
రౌడీయిజం గుండాగిరికి భయపడే ప్రసక్తే లేదు: బీజేపీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: బీజేపీ జాతీయ కార్యదర్శి సత్య కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ రెడ్డిలపై వైయస్సార్ పార్టీకి చెందిన రౌడీ మూకలు దాడి చేయడం హేయమైనచర్య అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీరల శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం రాయచోటిలో ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు ఎంపీ నందిగామ సురేష్ అనుచరులు వైసిపి గుండాలు అమరావతి రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్ పై దాడిని తీవ్రంగా తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. రాబోవు రోజుల్లో వైకాపా నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారనితెలిపారు. వైకాపా నాయకులు అరాచక పాలనకు నియంతృత్వ పోకడలకు ప్రజలు బుద్ధి చెప్తారని తెలిపారు. రాబోవు రోజుల్లో వైకాపా పాలనకు అన్ని వర్గాల ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలిపారు. అమరావతి రాజధాని రైతులకు మద్దతు తెలిపేందుకు వస్తున్న జాతీయ కార్యదర్శి దాడి చేయడం సిగ్గుచేటని తెలిపారు. గతంలో 2019 ఎన్నికల ముందు నేను అమరావతి లోని ఇల్లు కట్టుకున్నాను ఇక్కడి నుంచి అమరావతి ఎక్కడికి వెళ్ళదు అని చెప్పి ప్రజలకు కల్లబొల్లి మాయమాటలు చెప్పే అధికారంలోకి వచ్చినటువంటి ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రోజుల రాజధానులు పేరిట రాక్షసక్రీడకు తెర తీశారన్నారు. అమరావతి రాజధాని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు పై భౌతిక దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేయాలని ప్రయత్నం చేస్తున్నారు కానీ వైఎస్ఆర్సిపి చేస్తున్న ఈ రౌడీయిజం భయపడే ప్రసక్తి లేదన్నారు.

దళిత హక్కులకై ఉద్యమించాలి
డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవధి సుబ్బారావు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో దళిత హక్కుల పోరాట సమితి అన్నమయ్య జిల్లా మహాసభలు నిర్వహించడం జరిగింది. మహాసభ ప్రతినిధుల సభకు ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు మండెం సుధీర్ అధ్యక్షత వహించారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కుల వివక్షత, దళితుల పైన దాడులు, హత్యలు, దళిత మహిళల మీద అత్యాచారాలు అత్యధికమయ్యాయని అన్నారు. దళితులకు రక్షణ కల్పించడంలో, దళిత హక్కులను పరిరక్షించడంలో, దళిత చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. ఫలితంగా దళితుల అభివృద్ధి పట్ల దారుణ పరిస్థితి నెలకొందని ఉన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మతోన్మాద పార్టీ, దళితులకు రక్షణగా ఉన్న భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేయ ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ఇంకో అడుగు ముందుకేసి వైసీపీలో అగ్రవర్ణ నాయకులే స్వయంగా దళితుల పైన దాడులకు హత్యలు చేయడానికి తెగబడుతున్నారని అన్నారు. ఒకప్పుడు దళితుల పైన దాడులు జరిగితే అధికారులు, చట్టం రక్షణగా ఉండేదని కానీ ఇప్పుడు అధికారులు , ప్రభుత్వం, అగ్రవర్ణాలు కలిసి దళితులపై దాడులకు తెగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నేపథ్యంలో దళితులు దళిత సంఘాలు ఐక్యమై ఉద్యమాన్ని ఉధృతం చేయాలని అన్నారు. అందులో దళిత హక్కుల పోరాట సమితి అగ్ర భాగాన ఉంటుందని తెలిపారు. అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ కుల వివక్షత అంటరానితనం నేటికీ కొనసాగితుండడం దౌర్భాగ్యం ఉన్నారు. పాలకులు ఎస్సీ ,ఎస్టీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్లు తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతోందని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత దళిత సంఘాల పైన కమ్యూనిస్టు పార్టీల పైన ఉందని అన్నారు. మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున హాజరైన దళితులకు అభినందనలు తెలియజేశారు.